సాక్షి 24|7
వరంగల్ అర్బన్
శనివారం 19-8-2017

ఇక.. అక్రమాలకు చెక్



ఈజీఎస్‌కు ఆధార్‌తో అనుసంధానం

- కూలీల నుంచి ఆధార్, బ్యాంక్ ఖాతాల సేకరణ
- పనిలో నిమగ్నమైన ఫీల్డ్‌అసిస్టెంట్లు
- ఇప్పటివరకు 38,713 మంది వివరాలు పూర్తి
- ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశాలు

భీమదేవరపల్లి:

వలసలు నివారించి ఉన్న ఊళ్లోనే కూలీలకు పని కల్పించేందుకు ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలు, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2లో▸

జిల్లా	జాబ్‌కార్డు కలిగిన సభ్యులు	సేకరించినవి
వరంగల్ అర్బన్	1,64,706	17,808
వరంగల్ రూరల్	3,87,114	8,691
మహబూబాబాద్	4,97,380	4,252
జనగామ	3,09,617	6,631
జయశంకర్	4,77,033	1,331

మహిళల రక్షణకు హెల్ప్‌లైన్ 181

- నేటి నుంచి సేవలు ప్రారంభం
- జీవీకే సంస్థ సాంకేతిక సహకారంతో ఏర్పాటు
- నూతన ఒరవడికి నాంది పలకనున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ

కాజీపేట అర్బన్:

మహిళల రక్షణకు ఇప్పటికే షీటీంలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈవ్‌టీజింగ్, గృహహింస, లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లక తప్పని పరిస్థితి. అయితే.. పీఎస్‌లకు వెళ్లేందుకు చాలా మంది మహిళలు భయపడి వెనుకంజ వేస్తున్నట్లు గ్రహించిన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నూతన ఒరవడికి నాంది పలికింది. ఫోన్ ద్వారా ఫిర్యాదు స్వీకరించి.. సదరు మహిళలకు న్యాయం చేసేందుకు హెల్ప్‌లైన్‌కు రూపకల్పన చేసింది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా హెల్ప్‌లైన్ 181 అమల్లోకి రానుంది. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దీన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

జీవీకే సహకారంతో...

ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు - మిగతా 2లో▸

గతమెంతో ఘనం..



- నానాటికీ ప్రాభవం కోల్పోతున్న విద్యా నిలయం
- 42వ వసంతంలోకి అడుగిడుతున్న కేయూ
- ఊసే లేని పాలక మండలి నియామకం
- నేడు వర్సిటీ ఆవిర్భావ దినోత్సవం

- 11లో▸

మెరుగైన విద్యను అందిస్తాం



- 404 కాలేజీలకు రూ.325 కోట్లు
- హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- భవన నిర్మాణ పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలి
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- 7లో▸

నెల రోజుల్లో ఫైళ్లు క్లియర్ చేయాలి

- నాలాల పరిరక్షణకు చర్యలు
- రాష్ట్ర టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ విద్యాధర్

- 10లో▸

ఇక.. అక్రమాలకు చెక్

▶మొదటిపేజీ తరువాయి

పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఈజీఎస్ కూలీలకు సంబంధించిన వివరాలను ఆధార్, బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానం చేయనున్నారు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించారు. ఈ నెలాఖరులోగా జాబ్‌కార్డు కల్గిన ప్రతి కూలీకి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీఅయ్యాయి. ఈ మేరకు ఈజీఎస్ సిబ్బంది ఆయా గ్రామాల్లో కూలీల నుంచి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా.. నూతనంగా ఏర్పడిన ఐదు జిల్లాల్లో 18, 35,850 మంది జాబ్ కార్డులు కల్గి ఉండగా.. ఇందులో ఇప్పటివరకు 38,713 మందికి సంబంధించిన వివరాలను సేకరించినట్లు సమాచారం.

అక్రమాలకు తావు లేకుండా...

కరువు నేపథ్యంలో కూలీలకు అండగా నిలిచేందుకు 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కూలీలకు వరంగా మారగా.. కరువులో రైతులు సైతం వ్యవసాయ పనులు లేకపోవడంతో కూలీలుగా మారారు. కానీ.. చాలా చోట్ల కూలీలకు సకాలంలో డబ్బుల చెల్లింపులు జరగడం లేదని, ఒకరి పేరు మీద మరొకరు డబ్బులు తీసుకుంటున్నారని, ఆయా గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు దగ్గరి వారికి ఎక్కువ పనిదినాలు మస్టర్‌లో వేస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు తేలింది. పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించకపోవడంతో ఆందోళనలు సైతం చోటు చేసుకున్నాయి. దీంతో పాటు ఒక వ్యక్తికి రెండు బ్యాంక్ ఖాతాలు సైతం ఉన్న నేపథ్యంలో కూలీ డబ్బులు ఏ బ్యాంక్‌లో జమ అవుతున్న విషయం సైతం తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ప్రథమంగా 2006లో కూలీలకు జాబ్‌కార్డులను పంపిణీ చేశారు. ఆ సమయంలో జాబ్‌కార్డులు తీసుకున్న జాబితాలో నేడు కొంత మంది మృతిచెందగా.. మరికొందరు వివాహం చేసుకుని ఇతర గ్రామాలకు వెళ్లారు. మరికొందరు ఉమ్మడి కుటుంబంలో నుంచి వేరు అయ్యారు. దీంతో ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డుల పంపిణీ అస్తవ్యస్తంగా, అగమ్యగోచరంగా మారింది. వీటన్నింటికీ చెక్ పెడుతూ పనిచేసిన కూలీకి సంబంధించిన బ్యాంక్ ఖాతాలోకి నేరుగా డబ్బులు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు జాబ్ కార్డులు కల్గిన వ్యక్తికి సంబంధించిన ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్‌లను సేకరించే పనిలో ఆయా గ్రామాల్లోని ఫీల్డ్ /అసిస్టెంట్లు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రింటెడ్ ఫామ్స్‌లలో కూలీలకు సంబంధించిన ఆధార్, బ్యాంక్ అకౌంట్‌ను సేకరించి సదరు కూలీతో సంతకాన్ని చేయిస్తున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో కొంత మేర కూలీల వద్ద నుంచి వారి ఆధార్, ఖాతా నంబర్లను సేకరించారు. సేకరించిన ఆధార్, బ్యాంక్ నంబర్లను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయనున్నారు. ఈ ప్రక్రియ ఈ నెలఖారులోగా పూర్తి చేయనున్నారు.

ఎక్స్‌ప్రెస్ బస్సుకు డీలక్స్ రంగులు

నాన్‌స్టాప్ బోర్డుతో ఆర్టీసీ మోసం

హన్మకొండ: ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులతో ఆటలాడుకుంటుంది. బస్సుల రంగుల మార్చి, నాన్‌స్టాప్ బోర్డులు వేసి ప్రయాణికులను మోసం చేస్తూ ప్రయాణికులను గందరగోళానికి గురి చేస్తుంది. ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లోని తొర్రూరు డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సుకు డీలక్స్ రంగులు వేశారు. బస్సు పాయింట్ మీదికి రాగానే డీలక్స్ బస్సు వచ్చిందని ప్రయాణికులు బస్సు ఎక్కగానే ఎక్స్‌ప్రెస్ సీట్లు ఉంటాయి. అప్పుడు తెలుస్తుంది.. ప్రయాణికునికి తాను ఎక్కిన బస్సు డీలక్స్ కాదని రంగును చూసి మోసపోయామని.. తొర్రూరు డిపోకు చెందిన ఏపి 36 జడ్ 0146 బస్సుకు డీలక్స్ రంగులు వేశారు. ఈ బస్సు లోపలికి వెళ్లి చూస్తే ఎక్స్‌ప్రెస్ బస్సు సీట్లు కలిగి ఉంటుంది. ఈ బస్సు ప్రతి రోజు హన్మకొండ నుంచి సికింద్రాబాద్ వెళ్తుంది. రంగుతో పాటు నాన్‌స్టాప్ అని బోర్డు ఉండడంతో డీలక్స్ బస్సు ఏ స్టేజీలోను ఆగకుండా వెళ్తుంది. హాయిగా వెళ్లొచ్చని బస్సు ఎక్కుతారు. లోపలి ఏర్పాట్లు చూసి ఎక్స్‌ప్రెస్ బస్సులా ఉంది అని కొందరు ఏదో ఒక బస్సులో పోదాంలే అని కూర్చుంటుండగా, మరికొందరు ప్రయాణికులు దిగిపోతున్నారు. జనగామలో ఆగుతుంది...

హన్మకొండ–హైదరాబాద్ మధ్యన సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు నాన్‌స్టాప్ సర్వీసులుగా ఆర్టీసీ నడుపుతుంది. నాన్‌స్టాప్ బోర్డు చూడగానే త్వరగా హైదరాబాద్‌కు చేరుకోవ్చని ప్రయాణికుడు భావిస్తాడు. సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు నాన్‌స్టాప్‌గా వెళ్తున్నాయి. డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులకు నాన్‌స్టాప్ అని బోర్డు తగిలించి స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, ఆలేరులో ఆపుతూ వెళ్తున్నారని ప్రయాణికులు తెలిపారు. నాన్‌స్టాప్ బోర్డు చూడగానే బస్సు మధ్యలో ఎక్కడా ఆగదని ఎక్కుతున్నామని, ప్రయాణిస్తుంటే మధ్య స్టేజీల్లోనూ ఆపుతున్నారని ప్రయాణికులు తెలిపారు. నాన్‌స్టాప్ బోర్డులు ఏర్పాటు చేసి మోసం చేస్తున్నారని ప్రయాణికులు చెప్పారు. ప్రయాణికులను తమ డిపో బస్సుల్లో ఎక్కించుకోవాలనే పోటీ తత్వంతో డిపో అధికారులు ఇలాంటి ట్రిక్కులకు పాల్పడుతున్నారు. బస్సు మధ్యలో ఆపుతుండడంతో ఆర్టీసీ సిబ్బందితో ప్రయాణికులు గొడవపడుతున్నారు. మధ్య స్టేజీల్లో నిలిచే బస్సులకు నాన్‌స్టాప్ బోర్డు తొలగించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.



ఎక్స్‌ప్రెస్ బస్సుకు డీలక్స్ రంగు వేసిన తొర్రూరు డిపో బస్సు

మక్కల లారీ పట్టివేత

- డూప్లికేట్ నంబర్ ప్లేట్‌తో మార్కెట్‌కు వచ్చిన వైనం
- డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కేసముద్రం: డూప్లికేట్ నంబర్ ప్లేట్‌తో వచ్చిన ఓ మొక్కజొన్నల లారీని పట్టుకున్న సంఘటన కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... గుంటూరు జిల్లాకు చెందిన భాస్కర్‌రావు లారీలో మక్కల లోడ్‌తో కేసముద్రం మార్కెట్‌కు ఉదయాన్నే చేరుకున్నాడు. లారీ లోడ్ మక్కలను కొంటారా అంటూ స్థానిక వ్యాపారులను సంప్రదించగా సదరు వ్యాపారులు చెక్కులు ఇస్తామన్నారు. తమ ఇంట్లో పెళ్లి ఉందని చెక్కులు కాకుండా డబ్బులు ఇవ్వాలని అడిగాడు. మరికొందరు వ్యాపారులు కొనడానికి ముందుకు రాలేదు. ఈ క్రమంలో లారీ లోడ్ మక్కలను ఏకంగా అమ్మకానికి పెట్టడం, తానే రైతునని చెప్పడంతో వ్యాపారులకు అనుమానం కలిగి పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో వచ్చి లారీని పరిశీలించగా నంబర్ ప్లేట్‌పై మరో నంబర్ స్టిక్కర్‌ను అతికించినట్లు గుర్తించారు. ఒరిజనల్ నంబర్ ఏపీ 07 టీహెచ్ 1816 ఉండగా డూప్లికేట్ నంబర్ ఏపీ 16 టీవీ 593 నంబర్‌గల స్టిక్కర్‌ను అతికించినట్లు గుర్తించారు. వెంటనే లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే సదరు వ్యక్తి మాత్రం తనకేమీ తెలియదని కోదాడ దగ్గర మేళ్లచెరువు వద్ద ఒకరు మక్కలను మార్కెట్‌కు తీసుకెళ్లాలని కిరాయి కుదుర్చుకున్నాడని ఆపై మరిపెడ చెక్‌పోస్టు వద్ద చెక్ చేశాక అన్ని సక్రమంగానే ఉండటంతో ఇక్కడికి వచ్చామన్నారు. నీతో వచ్చిన వారెక్కడున్నారని ప్రశ్నించగా వారు ఎటువెళ్లారో తెలియడంలేదని చెప్పుకొచ్చాడు. స్టిక్కర్లు ఎందుకు అతికించారని అడుగగా ఈ లారీ తనదేనని, తాను ఫైనాన్స్ కింద డబ్బులు చెల్లించాల్సి ఉండడంతో లారీ తీసుకెళ్తారనే ఉద్దేశంతో ఇలా స్టిక్కర్లు వేశానని చెప్పుకొచ్చాడు. దీంతో లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌ను పోలీసులు విచారిస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని, ఇంకా పూర్తివివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మహిళల రక్షణకు హెల్ప్‌లైన్ 181

▶మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేసిన 108 వాహనాలకు సేవలందిస్తున్న జీవీకే సంస్థ ఈ హెల్ప్‌లైన్‌కు సాంకేతిక సహకారం అందిస్తోంది. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ద్వారా 181కు ఫిర్యాదు అందించగా.. డివిసెల్, సఖీ సెంటర్ కౌన్సిలర్లు, ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు, సదనాల ఇన్‌చార్జులు స్వీకరించి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు.

181ను సద్వినియోగం చేసుకోవాలి..



మహిళల రక్షణ కోసం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసే హెల్ప్‌లైన్–181 సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. ఉద్యోగినులు, విద్యార్థినులు, గృహిణులు ఎదుర్కొనే సమస్యలను ఫోన్ ద్వారా ఉచితంగా ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకుని ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి.

– ఇ.శైలజ, జిల్లా సంక్షేమాధికారి, వరంగల్ అర్బన్

సామాజిక తెలంగాణే 'ఇంటి పార్టీ' లక్ష్యం

- ఆంధ్ర పాలకుల నుంచి దొరల చేతిలో బందీ అయిన తెలంగాణ
- హామీలను మరిచిన కేసీఆర్
- పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్
- మానుకోటలో బహిరంగ సభ



మాట్లాడుతున్న చెరుకు సుధాకర్

నెహ్రూ సెంటర్(మహబూబాబాద్): సామాజిక తెలంగాణే లక్ష్యంగా తెలంగాణ ఇంటి పార్టీ ప్రజల ముందుకు వచ్చిందని తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని గాంధీపార్క్‌లో శుక్రవారం తెలంగాణ ఇంటి పార్టీ బహిరంగ సభ నిర్వహించారు. సామాజిక ఉద్యమ నేత లావుడ్యా శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో చెరుకు సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ దోపిడీకి గురవుతోందనే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటైందన్నారు. కాని అది పార్టీగా అవతరించి అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిందన్నారు. అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, 12 శాతం గిరిజనుల రిజర్వేషన్లపై తొలి జీవోను విడుదల చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చి మరిచారని విమర్శించారు. 2001లో ఉద్యమ స్ఫూర్తితో ఏర్పడిన తెలంగాణ ప్రస్తుతం దొంగలు, ద్రోహులను చేర్చుకొని తెలంగాణను దోచుకుంటున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా తెలంగాణ ఇంటి పార్టీ ఏర్పాటై మీ ఇంటి ముందుకు వచ్చిందన్నారు. కేవలం 0.4 శాతం ఉన్న సామాజిక వర్గం రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకొని దోచుకుంటుందని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక ఉద్యమ కార్యకర్త లావుడ్యా శంకర్ చౌహాన్ తన అనుచరులతో తెలంగాణ ఇంటి పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. అనంతరం శంకర్ చౌహాన్‌కు తెలంగాణ ఇంటి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురిని పార్టీలోకి చేర్చుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇంటి పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఝన్నం శ్రీనివాస్‌రెడ్డి, సోమన్న, రాజమొగిలి, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మల్లేశం, తిరుపతి రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

34 కిలోల ఎండు గంజాయి పట్టివేత

- రూ.1.72 లక్షల విలువ ఉంటుందని అంచనా
- ఒకరిపై కేసు నమోదు
- మరో ఘటనలో మహబూబాబాద్‌లో ఇద్దరి అరెస్ట్


శాయంపేట: నిందితుడి అరెస్టు చూపుతున్న ఎస్సై రాజబాబు


మహబూబాబాద్ రూరల్ : వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సీఐ

శాయంపేట(భూపాలపల్లి): అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన 34 కిలోల ఎండు గంజాయిని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై రాజబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలంలోని కొప్పులకు చెందిన ఆకుల రాజయ్య గత ఏడాది తన వ్యవసాయ భూమిలో అంతర పంటగా 80 మొక్కలను సాగుచేశాడు. పంట చేతికిరాగానే అమ్ముకునేందుకు తన ఇంట్లో రెండు సంచుల్లో నింపి నిల్వ ఉంచాడు. పక్కా సమాచారం మేరకు శుక్రవారం దాడి చేయగా ఇంట్లోనే ఉన్న 34 కిలోల ఎండు గంజాయి బయట పడిందన్నారు. దీని విలువ సుమారు రూ.1.72 లక్షలు ఉంటుందన్నారు. తహసీల్దార్ వెంకటభాస్కర్ సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. రాజయ్యపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. సిబ్బంది సాయిబాబా, రమేశ్, వీఆర్వోలు ఉన్నారు.

1200 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని బేతోలు గ్రామంలో 600 గ్రాములు, కురవి మండలం రాజోలు గ్రామశివారు బాలు తండాలో 600 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకొని దీనికి బాధ్యులైన ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరిలించామని ఎక్సైజ్ సీఐ బి.రమేష్‌చందర్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ మండలంలోని బేతోలులో ఎండు గంజాయిని నిల్వ ఉంచుకొని వినియోగదారులకు అమ్ముతున్నారని ఈ నెల 17న పక్కా సమాచారం వచ్చిందన్నారు. దీంతో వరంగల్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, మహబూబాబాద్ ఎక్సైజ్ అధికారులు బేతోలులోని భూక్య కౌసల్య ఇంట్లో తనిఖీలు నిర్వహించారని తెలిపారు. ఆమె ఇంట్లో ఒక మూలన ఉన్న చేతి సంచిలో 600 గ్రాముల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారన్నారు. వెంటనే అధికారులు ఎండు గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొచ్చావని అడగగా కురవి మండలం రాజోలు గ్రామశివారు బాలు తండాకు చెందిన భూక్య భగవాన్ వద్ద కొనుగోలు చేశానని చెప్పింది. కౌసల్యను అదుపులోకి తీసుకొని, భూక్య భగవాన్ ఇంటికి వెళ్లి అతడి ఇంట్లో కూడా తనిఖీలు చేయగా 600 గ్రా ముల ఎండు గంజాయి ఒక చేతి సంచిలో లభించింది. ఇద్దరి నుంచి 1200 గ్రాముల గంజాయిని స్వా ధీనం చేసుకున్నారు. అధికారులు కేసు నమోదు చేసి నిందితులను తొర్రూరు కోర్టులో మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి వారిని వరంగల్ సెంట్రల్ జైలుకు పంపించారు. వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ టీ.శ్రీనివాసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై కేఎస్ఎస్ఎన్ రాజు,ఎక్సైజ్ ఎస్సైలు కుమారస్వామి, రేష్మ సుల్తానా, రవికుమార్, పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం

- హసన్‌పర్తి వాసి మృతి


కుమార్ (ఫైల్)

హసన్‌పర్తి(వర్ధన్నపేట): హై దరాబాద్‌లోని గడ్డి అన్నారం మార్కెట్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హసన్‌పర్తికి చెందిన మేకల కుమార్(32) మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మేకల కుమార్ డీసీఎం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం సూర్యపేట నుంచి గడ్డి అన్నారం మార్కెట్‌కు బత్తాయిపళ్లను తీసుకెళ్లాడు. డీసీఎంను మార్కెట్‌లో పార్క్ చేసి వర్షానికి తడవకుండా ఉండేందుకు కప్పిన టార్పాలిన్‌ను తీసి మడతపెట్టే క్రమంలో వెనుకవైపు నుంచి వచ్చిన మరో వాహనం కుమార్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడు టీఆర్ఎస్ కార్యకర్త.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

డోర్నకల్: మండల కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్‌లో శుక్రవారం ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై మురళీధర్‌రాజు కథనం ప్రకారం.. అంబేడ్కర్‌నగర్‌కు చెందిన మారెపాక రవిరాజ్(47) పెయింటర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం బీటెక్ చదువుతున్న కుమారుడి పుట్టిన రోజు కావడంతో కేక్‌తో పాటు ఇతర సామగ్రిని కొనుగోలు చేసేందుకు అంబేడ్కర్‌నగర్ నుంచి మెయిన్ రోడ్డుకు కాలినడకన వెళ్తున్నాడు. బుద్దారం వైపు నుంచి డోర్నకల్‌కు వస్తున్న ద్విచక్ర వాహనం రవిరాజ్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించి ఖమ్మం లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మమతా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

పాన్‌మసాల పట్టివేత

కాజీపేటరూరల్: భువనేశ్వర్ నుంచి ముంబాయి వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో టొబాకో పాన్‌మసాల ఉత్పత్తులను కాజీపేట జీఆర్‌పీ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్సై దయాకర్ తెలిపిన ఒడిస్సా గంజాం జిల్లాకు చెందిన సంజయ్ దాలియా వ్యక్తి ప్రభుత్వ నిషేధిత టొబాకో, గుట్కా, శివాజీమూన్ పాన్‌మసాలను తరలిస్తున్నారు. భరంపూర్ నుంచి ముంబాయికి వెళ్లేందుకుస్లీపర్‌క్లాస్–10 బోగిలో ప్రయాణం చేస్తున్నాడు. కోణార్క్‌లో కాజీపేట పోలీసులు తనిఖీలు చేసుకుంటూ జనగాం వరకు వెళ్లారు. అనుమానాస్పదంగా రైల్లో కనిపించిన లగేజీలను తనిఖీ చేయగా టోబాకో, పాన్‌మసాల లగేజీలను గుర్తించి ఆరా తీశారు. వీటిని తరలిస్తున్న సంజయ్‌ను, సుమారు రూ. 20వేల విలువగల టొబాకో పాన్‌మసాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని కాజీపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.

తేలు కాటుకు యువకుడి బలి

- గతంలో అన్న, ఇప్పుడు తమ్ముడు మృతి
- అల్లీపురంలో అలుముకున్న విషాదఛాయలు


రాజు (ఫైల్)

మామునూరు(వర్ధన్నపేట): తేలు కాటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఖిలా వరంగల్ మండలం అల్లీపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం..అల్లీపురం గ్రామానికి చెందిన ముప్ప వీరస్వామి, సాంబలక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పదిహేనేళ్ల క్రితం వ్యవసాయ బావి వద్ద తేలు కాటుతో పెద్ద కుమారుడు మృతి చెందాడు. ఉన్న ఏకైక కుమారుడు ముప్ప రాజు(25) మంగళవారం సాయంత్రం తన వ్యవసాయ బావివద్ద పనులు చేస్తుండగా తేలు కాటేసింది. దీంతో తల్లిదండ్రులు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు. వెంటనే రాజును హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి రెండేళ్ల క్రితం నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన స్రవంతితో వివాహం జరిగింది. స్రవంతి ప్రస్తుతం గర్భిణి. ఒకే ఇంటికి చెందిన ఇద్దరు సోదరులను తేలు కాటు వేయడంతో మృత్యువాత పడగా ఆ కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టేసింది. మృతుడి తండ్రి వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యుగేందర్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

- అడ్డబాట తండాలో ఘటన
- గొల్లబామ తండాలో విషాదఛాయలు


సురేష్ మృతదేహం


లావుడ్యా సురేష్(ఫైల్)

చెన్నారావుపేట(నర్సంపేట): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఖాదర్‌పేట శివారు అడ్డబాట తండాలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాదర్‌పేట శివారు గొల్లబామ తండాకు చెందిన లావుడ్యా రాములు, మంజుల దంపతుల చిన్న కుమారుడు సురేష్(20) గురువారం సాయంత్రం అదే తండాకు చెందిన ఆంగోతు సుధాకర్‌తో సమీపంలోని సూర్యపేట తండాలో ఉంటున్న సుధాకర్ మామ ధారావత్ బాలు ఇంటికి వెళ్లారు. బాలు ఇంటి పక్క నివాసం ఉంటున్న ధారావత్ ఉషా అనే ఇంటర్ విద్యార్థినితో సురేష్ మాట్లాడుతున్నాడు. గమనించిన ఉషా బాబాయి కుమారుడు ధారావత్ నవీన్ తన చెల్లితో ఎందుకు మాట్లాడుతున్నావని ఘర్షణకు దిగాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం నవీన్, అతని తండ్రి ఈర్యలు ఇద్దరు కలిసి తండాకు ఎందుకు వచ్చారని సురేష్, సుధాకర్‌లపై దాడి చేయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో అడ్డబాట తండా సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద సురేష్ మృతి చెంది ఉన్నాడు. అటు వైపుగా వెళ్తున్న తండావాసులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్సై కూచిపూడి జగదీష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించాడు. శుక్రవారం ఉదయం పోస్టుమార్టమ్‌కు తరలించారు. సురేష్‌ను ధారావత్ నవీన్ అతని తండ్రి ఈర్యలు కొట్టి చంపారని మృతుడి తల్లి దండ్రులు,బంధువులు ఆరోపించారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి మంజుల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సురేష్ మృతితో గొల్లభామ తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కల్తీ నూనె వ్యాపారంపై పోలీసుల నిఘా

- రూ.2.20 లక్షల విలువైన ఆయిల్ పట్టివేత
- దందా మానుకోకపోతే చర్యలు తప్పవు : సీఐ


నిందితుడి అరెస్టు చూపుతున్న సీఐ మోహన్

చిట్యాల(భూపాలపల్లి): కల్తీ నూనె వ్యాపారంపై పోలీసులు డేగ కన్ను వేశారు. చిట్యాల సెకండ్ ఎస్సై స్వామి ఆధ్వర్యంలో నెల రోజుల నుంచి దాడులు నిర్వహిస్తున్నారు. గుట్కా, ఇతర మత్తు పదార్థాలు, గుడుంబా నిర్మూలన కోసం దాడులు, దర్బార్‌లు నిర్వహిస్తూనే మరో వైపు రేషన్ బియ్యం, కల్తీనూనె సరఫరాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో శుక్రవారం వరంగల్‌లోని రంగశాయిపేటకు చెందిన ప్రభాకర్ ఎంటర్‌ప్రైజెష్ నిర్వాహకుడు ప్రభాకర్ వాహనంలో చిట్యాల, టేకుమట్ల మండలాల్లో కల్తీనూనెను సప్‌లై చేసేందుకు వస్తుండగా చల్లగరిగె వద్ద ఎస్సై వాహనాన్ని ఆపి సోదా చేయడంతో 21 పీపాలు దొరికాయి. వెంటనే వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ గంధ్రతి మోహన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టుకున్న నూనె విలువ రూ. 2.20 లక్షలు ఉంటుందని చెప్పారు. కల్తీ నూనె సరఫరా చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. నూనె డబ్బాలను సీజ్ చేసి భూపాలపల్లి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌కు డబ్బాలను, ప్రభాకర్‌ను అప్పగించడం జరిగిందని సీఐ తెలిపారు. వ్యాపారులు కల్తీనూనె వ్యాపార దందాను మానుకోవాలని హెచ్చరించారు.

నేడు పాకిస్తాన్ ఖైదీ విడుదల

వరంగల్:

దేశద్రోహం, గూఢచర్యం తదితర నేరాలకు పాల్పడి 14 ఏళ్ల జైలు శిక్ష అనుభవించిన పాకిస్తాన్‌కు చెందిన అర్షద్ మాలిక్‌ను వరంగల్ సెంట్రల్ జైలు నుంచి శనివారం విడుదల చేయనున్నట్లు జైలు సూపరింటెండెంట్ ఎం.సంపత్ తెలిపారు. పాకిస్తాన్‌కు చెందిన మహ్మద్ అర్షద్ మహమూద్ అలియాస్ అర్షద్ మాలిక్ దేశంలో ఉంటూ పాకిస్తాన్‌కు రహస్యాలు చేరవేస్తున్నాడనే నేరంపై హైదరాబాద్ అబిడ్స్ పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై దేశద్రోహంతో పాటు గూఢచర్యం తదితర కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. విచారించిన జడ్జి నేరం రుజువు కావడంతో అతడికి జీవితఖైదు విధించడంతో విశాఖలోని సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే.. భద్రత కారణాల వల్ల అర్షద్ మాలిక్‌ను అక్కడి నుంచి 2014 జూన్‌లో వరంగల్ సెంట్రల్‌జైలుకు తీసుకొచ్చారు. అతడి జీవితఖైదు శిక్ష పూర్తి కావడంతో 16 ఆగస్టు 2016లో సెంట్రల్ జైలు నుంచి విడుదల చేశారు. కానీ.. పాకిస్తాన్‌కు పంపించే ఏర్పాట్లు పూర్తి కాకపోవడంతో అర్షద్ మాలిక్‌ను విడుదలైన వెంటనే మళ్లీ అదుపులోకి తీసుకున్నారు. దౌత్యపరమైన అనుమతులు పూర్తి కావడంతో వాఘా సరిహద్దులోని ఆ దేశానికి చెందిన సైనిక అధికారులకు అప్పగించాలని భారత హోంమంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శనివారం అబిడ్స్ పోలీసులకు అతడిని అప్పగిస్తున్నట్లు సంపత్ వెల్లడించారు.

ఆడపిల్ల పుడుతుందని..



ఏరియా ఆస్పత్రిలో విచారణ చేస్తున్న ఎస్సై

- అబార్షన్‌కు ప్రయత్నించిన మహిళ
- అర్ధరాత్రి కలెక్టర్‌కు అజ్ఞాత వ్యక్తి ఫోన్
- వైద్యశాఖను అప్రమత్తం చేసిన ఉన్నతాధికారి
- ఇంజక్షన్ తీసుకోవడంతో ఆడశిశువు మృత్యువాత
- విచారణ ప్రారంభించిన పోలీసులు
- కడుపు నొప్పితోనే ఆస్పత్రిలో చేరానని చెబుతున్న మహిళ

జనగామ: రెండో కాన్పులో ఆడపిల్ల పుడుతుందని తెలుసుకున్న ఓ గర్భిణి అబార్షన్ చేయించుకున్న సంఘటన గురువారం అర్ధరాత్రి జనగామ జిల్లా కేంద్రంలోని స్వర్ణకళామందిర్ రహదారిలోని నాని ఆస్పత్రిలో వెలుగుచూసింది. రాత్రి 12 గంటలకు మహిళకు అబార్షన్ చేసేందుకు వైద్యులు ప్రయత్నిస్తుండగా ఓఅజ్ఞాత వ్యక్తి కలెక్టర్ శ్రీదేవసేనకు ఫోన్‌చేసి సమాచారం అందించారు. వెంటనే ఆమె అబార్షన్ జరుగకుండా ఆపాలని డీఎంహెచ్‌ఓ అన్నప్రసన్నకుమారిని ఆదేశించారు. వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు చెందిన ఐదు నెలల గర్భిణి జనగామలోని నాని ఆస్పత్రికి గురువారం వచ్చింది. అయితే తనకు ఆడపిల్ల పుడుతుందనే అనుమానంతో అబార్షన్ చేయించుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు డాక్టర్లు ఆమెకు ఇంజక్షన్ కూడా వేశారు. గమనించిన ఓ అజ్ఞాత వ్యక్తి కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా ఆమె డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. దీంతో అర్ధరాత్రి ప్రభుత్వ వైద్యులు నాని ఆస్పత్రికి వెళ్లి సదరు మహిళను ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత ఆమె ఆడశిశువుకు జన్మనిచ్చింది. రెండో కాన్పులో ఆడపిల్ల పుడుతుందని తెలుసుకునే మహిళ అబార్షన్‌కు ప్రయత్నించి ఉంటుందని డీఎంహెచ్‌ఓ విలేకరులకు తెలిపారు. దీనిపై పూర్తి విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

పోలీసుల విచారణ

డీఎంహెచ్‌ఓ ఫిర్యాదు స్వీకరించిన జనగామ పోలీసులు విచారణ మొదలు పెట్టారు. ఈ మేరకు ఎస్సై సంతోషం రవీందర్ ఏరియా ఆస్పత్రికి వెళ్లి సంఘటనకు సంబంధించి వివరాలను సేకరించారు. బాధిత మహిళ ఆస్పత్రికి అబార్షన్ కోసం వచ్చిందా.. లేకుంటే కడుపు నొప్పి భరించలేక వచ్చిందా.. అనే దానిపై ఆరా తీస్తున్నట్లు ఎస్సై వివరించారు. నిజంగా కడుపునొప్పితోనే వస్తే చిన్న పిల్లల ఆస్పత్రికి ఎందుకు వచ్చిందనే విషయంపై వైద్యారోగ్యశాఖ, పోలీసులు దృష్టిసారించారు. అయితే తాను కడుపు నొప్పితో బాధపడుతూనే ఆస్పత్రికి వచ్చానని మహిళ చెప్పినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆడపిల్ల అని తేల్చింది ఎవరు?

ఆడపిల్ల అని తెలియగానే.. కడుపులోనే చంపేస్తున్న సంఘటనలు ప్రతి నిత్యం ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. స్కానింగ్ కేంద్రా ల్లో ఆడ..మగా అని చెప్పొద్దని ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా.. డబ్బులకు కక్కుర్తి పడుతున్న కొంతమంది మూడో కంటికి తెలియకుండా చెప్పేస్తున్నారు. బాధిత మహిళా కడుపులో పెరుగుతున్న శిశువు ఆడా, మగ అనేది ఎవరు చెప్పారనే దానిపై పోలీసులు, డీఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో విచారణ చేస్తున్నారు.

ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియానికి కొత్త హంగులు

- దాని స్థానంలో ఓయూ సెంటినరీ బ్లాక్ నిర్మాణం
- రూ.10 కోట్ల వ్యయంతో ఏర్పాటు
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి వెల్లడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

కేయూ క్యాంపస్: హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం స్థానంలో రూ.10 కోట్ల వ్యయంతో ఓయూ సెంటినరీ బ్లాక్ నిర్మాణం చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి వెల్లడించారు. ఆ కళాశాల సెమినార్‌హాల్‌లో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌తో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 1968 నుంచి 1972 వరకు ఇక్కడే పీయూసీ కోర్సు చదివానని గుర్తు చేసుకున్నారు. ఓయూ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఆర్ట్స్ కళాశాల గతంలో ఓయూ పరిధిలో ఉండేదని.. ఈ మేరకు ఈ కళాశాలలో ఓయూ సెంటినరీ బ్లాక్‌ను నిర్మించాలనే తలంపు వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే ఓయూ నిధుల్లో నుంచి రూ.10 కోట్లు ఆర్ట్స్ కళాశాలకు కేటాయించినట్లు వివరించారు. ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం 70 ఏళ్ల క్రితం నిర్మించినదని.. అది ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందన్నారు. దాన్ని కూల్చివేసి ఆ స్థానంలో ఓయూ సెంటినరీ బ్లాక్ నిర్మించేందుకు అప్పట్లోనే తాను అప్పటి కళాశాల ప్రిన్సిపాల్‌కు డిజైన్, డీపీఆర్ రూపొందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించానని చెప్పారు. కానీ.. ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఈ కళాశాల విద్యార్థిగా ఏదైనా అభివృద్ధి పనులు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కానీ..తనతో పనిచేయించుకునేందుకు సిద్ధంగా లేకపోవడం శోచనీయమని అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్నాళ్లు వేచిచూశానని.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ రోజు స్వయంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం వద్దకు వచ్చి పరిశీలించానన్నారు. దీని స్థానంలో రూ.10 కోట్ల వ్యయంతో ఓయూ సెంటినరీ బ్లాక్‌ను నిర్మించితీరుతామన్నారు. ఇందులో పార్కింగ్ తోపాటు ఆధునిక హంగులు ఉండేలా 1500 సీటింగ్ తోపాటు మరో రెండు సెమినార్ హాళ్లు, ఒకటి 300 సీటింగ్‌తో, మరొకటి 100 సీటింగ్‌తో నిర్మిస్తామన్నారు. వరంగల్ పట్టణ ప్రజలకు ఇది ఉపయోగపడుతుందని.. ఆ బ్లాక్‌ను వివిధ కార్యక్రమాలకు రెంట్‌కు ఇస్తే ఆర్ట్స్ కళాశాలకు అదనంగా రెవెన్యూ సమకూరుతుందని సూచించారు. ఈ బ్లాక్ నిర్మాణానికి డీపీఆర్‌లు రూపొందించాలని.. ఆ తర్వాత టెండర్లు పిలిచి ఏడాదిలోపు నిర్మాణం పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించినట్లు కడియం వెల్లడించారు. కేయూ వీసీ సాయన్న, జాయింట్ కలెక్టర్ దయానంద్, కేయూ రిజిస్ట్రార్ పురుషోత్తమ్, తెలంగాణ వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, కార్పొరేటర్ జోరిక రమేష్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

భార్యపై భర్త దాడి

కాజీపేట అర్బన్: భార్యపై దాడి చేసిన భర్తపై సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు చేశారు. సుబేదారి ఎస్సై దుర్గం మహేందర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హన్మకొండ వడ్డెపెల్లిలోని ఎన్జీఓస్ కాలనీకి చెందిన మాగంటి సుషాంత్, వృషాలి 2002 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న సుషాంత్ మరొక స్త్రీతో సంబంధం పెట్టుకున్నాడు. దీంతో నగరానికి వచ్చినప్పుడల్లా భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ నెల 12వ తేదీన గొడవ తారాస్థాయికి చేరడంతో భార్యపై అతడు దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన వృషాలి ఆసుపత్రిలో చికిత్స అనంతరం శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లోకల్ వాయిస్

స్వచ్ఛంద సంస్థలకు అవకాశం కల్పించాలి



కాజీపేట అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు అవకాశం కల్పించాలి. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు నిస్వార్థంగా సేవలలు అందిస్తాం.

- మంద శ్యాంసన్, న్యూశాయంపేట

కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదు



మధ్యాహ్న భోజనం పథకంలో కాంట్రాక్టర్లు లాభం కోసం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. ప్రభుత్వం అక్షయపాత్రకు కాకుండా సామాజిక సేవల్లో రాణించే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు అవకాశం కల్పించాలి.

- కుమార్‌యాదవ్, న్యూశాయంపేట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

గోళ్లపై సజీవ చిత్రాలు

- మార్కెట్‌లో ఆకట్టుకుంటున్న నెయిల్ ఆర్ట్ ప్రింట్
- గోళ్ల అలంకరణపై పెరుగుతున్న మక్కువ
- మార్కెట్‌లోకి ఎన్నో ఖరీదైన పెయింట్లు
- రంగును బట్టి వారి మనస్తత్వం



గోళ్లపై వేసిన పెయింటింగ్స్

కాజీపేట: ఏ పండుగ వచ్చినా ఏ వేడుకైనా మెహందీతో పాటు చేతులకు అందాన్నిచ్చేది గోళ్ల అలంకరణ. మగువల అందాన్ని మరింత పెంచేవిధంగా నెయిల్ పెయింటింగ్ ప్రస్తుతం ట్రెండ్‌గా మారింది. శుభకార్యాల్లో అందరిలో ప్రత్యేకంగా కనిపించాలని మహిళలు మేకప్‌తోపాటు నేల్ పెయింటింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఐ లైనర్ నుంచి మొదలుకొని చేతి గోళ్ల వరకు అన్నీ ఒకే రంగులోనివి మేకప్ చేసుకుంటున్నారు. ఇప్పుడు గ్లామరస్‌గా కనిపించడం కోసం చేతి గోళ్ల అందాన్ని కూడా పెంచుతున్నారు.

మార్కెట్లో నెయిల్ ఆర్ట్ ప్రింట్‌పై మోజు..

గోళ్లకు రంగులు వేయడం కూడా ప్రస్తుతం ఒక కళగా మారిపోయింది. గోళ్లపై ఎన్నెన్నో షేడ్స్ వచ్చాయి. ఫ్లోరల్, స్ట్రీట్ లైన్ స్టార్స్ లాంటివి కూడా నెయిల్ పెయింట్స్ కిందకే వస్తున్నాయి. గోళ్ల పైన అద్భుతమైన దృశ్యాలు రంగులతో తీర్చిదిద్దుతున్నారు. రకరకాల పద్ధతుల్లో ఫ్లోరల్ ప్రింట్ బాగా ప్రచారంలోకి వచ్చింది. అంతే కాకుండా జామెట్రీ పాటరన్, డాట్స్, స్ట్రేట్ లైన్, స్టార్స్, పోర్ర్టేట్‌తో పాటు రెడీమెడ్ స్టిక్కర్లతో కూడా గోళ్లను అలంకరించుకుంటున్నారు.

కొందరి గోళ్లు చిన్నగా ఉంటే దానికి అనువైన ఆర్టిఫిషియల్ నెయిల్స్ కూడా లభిస్తున్నాయి. ఎక్రిలిక్, ఫైబర్ లాంటి కిట్టులు కూడా ఉన్నాయి. ఎక్రిలిక్ ఎక్కువగా ప్రచారంలో ఉన్నాయి. వీటిపై ఆర్ట్ లభిస్తుండటంతో మహిళలు ఎక్కువగా వీటిపై ఆసక్తి చూపుతున్నారు. రెడీమెడ్‌గా లభించే గోళ్లు మెటల్ రూపంలో కూడా మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వీటిధర దాదా పు రూ.400–600 వరకు ఉంది. ఇక నెయిల్ ఆర్ట్ ప్రింట్ ఉన్నవి రూ.1500 వరకు మగువల ఆసక్తికి అనుగుణంగా లభిస్తున్నాయి.

వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

నెయిల్ పెయింటింగ్ వేసుకునే వారు వర్షాకాలంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కలర్సను వాడే ముందు గోళ్లను డీహైడ్రెట్ చేయకూడదు. విటమిన్ ఫ్రీ అప్లికేషన్ ద్వారా గోళ్లకు పోషణ అందించాలి. తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. వీలైనంత వరకు వేళ్లను శుభ్రంగా కడుక్కోవాలి. గోళ్లను శుభ్రం చేయాలి. వర్షాకాలంలో పాదాలకు ఎక్కువగా నీళ్లు ఉండడం వల్ల గోళ్లకు ఫంగస్ వస్తుంది. వీలైనంత మేరకు గోళ్లను పొడిగా ఉంచుకోవాలి. సాఫ్ట్ బ్రష్ స్క్రబ్‌తో క్లీనింగ్ చేయడం మంచిది. మసాజ్ చేయడం వల్ల గోళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

రంగులతో వ్యక్తిత్వం..

నెయిల్ పాలిష్ పెయింట్ అందాన్ని పెంచడమే కాకుండా వ్యక్తిత్వాన్ని కూడా చాటుతుంది. గులాబీ రంగు ఇతరులకు ఎక్కువ ప్రాధాన్యం, పసుపు రంగు వేసుకునేవారికి ఫ్యాషన్ పరిజ్ఞానం ఉంటుంది. క్లోరల్ మార్ట్ వేసుకునేవారు ప్రశాంతంగా తమదైన లోకంలో తమకు ఇష్టమైన పనులు చేస్తారని భావిస్తారు. ఆకుపచ్చని పాలిష్ వాడేవారు తమ జీవితం అంటే ఎంతో ప్రేమగా స్నేహితులను ఇష్టపడతారు. తెలుపు రంగు వాడేవారు ప్రముఖ స్థానంలో ఉండాలనుకుంటారు. ఎరుపు రంగు జీవితంలో సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉంటుంది. బ్లూ కలర్ వాడేవారు చిన్నపిల్లల మనస్తత్వం కలిగి ఉండటమేగాకుండా ప్రతిరోజు కొత్తగా ప్రారంభించాలని కోరుకుంటారు.

ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలను తరలించొద్దు

- మంత్రికి విద్యార్థుల వినతి

విద్యారణ్యపురి: హన్మకొండలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలను తరలించవద్దంటూ ఆ కళాశాల విద్యార్థులు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకు వచ్చిన మంత్రి కడియం శ్రీహరికి శంకుస్థాపన అనంతరం విద్యార్థులు విన్నవించారు. స్పందించిన మంత్రి కడియం శ్రీహరి ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలకు మరో భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.



మంత్రి కడియం శ్రీహరికి విన్నవిస్తున్న విద్యార్థులు

ప్రధాన రహదారిపై విరిగిన వేప చెట్టు కొమ్మలు

కాజీపేట: సిద్ధార్థనగర్ ప్రధాన రహదారిపై శుక్రవారం వర్షంతోపాటు ఈదురు గాలులు వీయడంతో వేప చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎక్సైజ్ కార్యాలయం వైపు వెళ్లాల్సిన కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ సిబ్బంది విరిగిన చెట్టు కొమ్మలను తొలగించారు.



కాజీపేట: టీకా ఇచ్చినట్లుగా సర్టిఫికెట్ అందిస్తున్న అధికారులు

టీకాలు ఇచ్చేందుకు తల్లిదండ్రులు సహకరించాలి

కాజీపేట: వ్యాధి నివారణకు ముందస్తుగా పిల్లలకు టీకాలు ఇప్పించడానికి తల్లిదండ్రులు సహకరించాలని డిప్యూటీ పారా మెడికల్ అధికారి రెంటాల కేశవరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సోమిడి అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఉచిత మీజిల్స్, రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు, సిబ్బందితో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి వెళ్లి టీకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో డాక్టర్ అర్చన, బీజే.కమలాకర్, ఏపీఎంఏ నాగరాజు, సీఓ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్కరికి మీజిల్స్, రూబెల్లా టీకా వేయాలని కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ సూచించారు. 46వ డివిజన్ గోపాలపురంలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి రవళి, ఏఎన్ఎంలు శ్రీదేవి, అరుణ, సుజాత, లావణ్య, అనూష పాల్గొన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1512	1360
జొన్నలు(పచ్చవి)	---	---
పల్లికాయ	4200	2000
కందులు కొత్తవి	4280	2925
కందులు (హెచ్ఎసీఏ)	---	---
పెసర్లు	4650	3000
శనిగలు	6011	5825
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5240	4900
పసుపు(క్వింటాల్)		
కాడి	7200	6200
గోల	6800	6000
మిర్చి(క్వింటాల్)	---	---
తేజ	5000	2000
వండర్‌హాట్	2100	1100
దీపిక	---	---
దేశి	---	---
సింగిల్ పట్టీ	---	---
తాలు	1000	500

పాడి-పంట

మందతో మంచి ఆదాయం..

- జాగ్రత్తలు పాటిస్తే గొర్రెల పెంపకం లాభదాయకం
- మల్హార్ మండల పశువైద్యాధికారి జగపతిరావు



కొట్టంలో ఉన్న గొర్రెలు



జగపతిరావు

మల్హార్(మంథని): గొర్రెల పెంపకం లాభదాయకంగా ఉండాలంటే పిల్లలు పుట్టిన వెంటనే శాస్త్రీయ పద్ధతిలో యాజమాన్యం, పోషణ, ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల పశువైద్యాధికారి జగపతిరావు సూచించారు. అలా చేస్తే మందతో మంచి ఆదాయం ఉంటుందని తెలిపారు. అందుకు ఆయన సూచించిన అంశాలు ఇవే..

పుట్టిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గొర్రెపిల్ల పుట్టిన వెంటనే ముక్కు, నోరు మీద ఉండే పొర తొలిగించాలి. పొడి గుడ్డతో తుడవాలి. బొడ్డు దానంతట అదే విడపోకపోతే రెండు అంగుళాల పొడవు వరకు కత్తిరించి ఉప్పుతో శుభ్రపరచాలి. పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలి. పిల్లలను పొడిగా ఉండి వెలుతురు, గాలి బాగా ప్రసరించే ప్రాంతాల్లో కట్టేయాలి. పిల్లలను చలి, గాలి నుంచి కాపాడాలి.

పాలు మరిచే వరకు పాటించాల్సిన అంశాలు

పాలు మరిచే వరకు (దాదాపు మూడు నెలలు) గొర్రె పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పిల్లలను తల్లితో పాటు మందకు పంపకుండా కొట్టంలోనే పెంచాలి. తల్లితో పాటు పంపితే శక్తి వృథా అయి పెరుగుదల తగ్గుతుంది. ఇంటి దగ్గర పెట్టిన పిల్లలను గాలి, వెలుతురు బాగా ఉండే కొట్టంలో తడికలు కట్టి అందులో వదలాలి. అలాగే పిల్లలు మట్టి తినకుండా చూడాలి. కొన్ని ప్రాంతాల్లో గంప కింద పిల్లలను కప్పిపెడతారు. ఇలా చేయడం వల్ల దాని కింద రొచ్చుగా తయారై అమోనియా వాయువు విడదలై పిల్లలు అనారోగ్యానికి గురవుతాయి.

చిన్న పిల్లల పోషణ

గొర్రె పిల్లలో పెరుగుదల మొదటి మూడు నెలల్లో ఎక్కువగా ఉంటుంది. ఇలా అధిక పెరుగుదల ఉన్న గొర్రె పిల్లలే ముందు ఆరోగ్యంగా ఉండి ఎక్కువ బరువు తూగి లాభాలు చేకుర్చుతాయి. పాలు మరిచే వయసు వరకు తల్లి పాలకు అదనంగా పోషణ ఇవ్వాలి. పిల్ల గొర్రెలను తల్లుల నుంచి వేరు చేసి దడిలో ఉంచి పెంచాలి. పిల్లల దడిలో వేప కొమ్మలు వేలాడ దీస్తే పిల్లలు నిధానంగా ఆకు తింటూ అవి జీర్ణించుకోవాడానికి అలవాటు పడుతాయి.

ఆరోగ్య పరిరక్షణ

తల్లిగొర్రెలను మేతకు పంపిన తర్వాత వేపాకు లేదా పిల్లల దాణా వేసి అన్ని పిల్లిలు ఆరోగ్యంగా ఉన్నది లేనిది చూడాలి. పిల్లల దడిలో కింద వరిగడ్డి పరిచితే వెచ్చగా ఉండి మట్టి తినడానికి వీలుండదు. దడి రొచ్చుగా, చీకటి ఉంచొద్దు. మూడు నెలల వయసయ్యు దాటిన తర్వాత మొదటి నట్టల నివారణమందు తాగించాలి. దీని తర్వాత 10–15 రోజుల వ్యవధిలో చిటుకవ్యాధి టీకా మందు ఇవ్వాలి. మరో 15రోజులకు రెండో డోసు టీకా ఇవ్వాలి. తిరిగి 15–30రోజుల తర్వాత బొబ్బరోగానికి టీకా మందు ఇప్పించాలి. ఇలా శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ గొర్రెపిల్లలను పెంచితే పెరుగుదల బాగుంటుంది.

దీపపు ఎరలతో పురుగులకు చెక్...

దుగ్గొండి(నర్సంపేట): ఆకుముడుత, రెక్కల పురుగులు, పొగాకు లద్దెపురుగులు, ఎర్ర గొంగళి పురుగులు తరచూ పంటలకు హాని చేస్తుంటాయి. ఇలాంటి సమయాల్లో దీపపు ఎరలను ఉపయోగించడం ద్వారా వాటివల్ల హాని ఎంత మేరకు ఉందో అంచనా వేయవచ్చునని వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండల వ్యవసాయాధికారి చిలువేరు దయాకర్ అన్నారు. దీపపు ఎరల(లైట్ ట్రాఫ్) తో పురుగుల ఉధృతిని పసిగట్టి తగిన నివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు. ఈ ఎరలను ఎలా ఉపయోగించాలో ఆయన వివరించారు.

ఎరలు ఉపయోగించే విధానం..

- పత్తి, పసుపు, వేరుశనగ, మిరప పంటలలో నవంబర్ నెల వరకు దీపపు ఎరలను అమర్చుకోవాలి.
- చేలలో నేలపై 8 అంగుళాల ఎత్తులో ఒక వెడెల్పాటి పల్లెం ఉంచాలి. అందులో నీరు పోయాలి. నీరులో కాస్తా కిరోసిన్ గాని, లేక 2 మిల్లీలీటర్ల క్లోరోపైరిపాస్ గాని కలపాలి.
- పల్లెం పైభాగంలో మీటరు ఎత్తులో విద్యుత్ బల్బును వేలాడదీయాలి. సాయంత్రం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు బల్బ్‌ను వేసి ఉంచాలి. అనంతరం ఆర్పివేయాలి. 2, 3 ఎకరాలకు ఒక దీపపు ఎర సరిపోతుంది. ఇలా చేయడం వల్ల రెక్కల పురుగులు విద్యుత్‌కాంతికి ఆకర్షితమై కింద ఏర్పాటు చేసిన పల్లెంలో పడి మృతి చెందుతాయి. పురుగులు పల్లెంలో రోజుకు 100కు పైబడి పడి మృతిచెందితే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి.



దుగ్గొండి: పత్తి పంటలో ఏర్పాటు చేసిన దీపపు ఎర

భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం
28.0/24.8°
27.6/24.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేరింగ్‌బాజ్ 2

మెరుగైన విద్యనందించేందుకు కృషి..

- 404 కాలేజీలకు రూ.325 కోట్లు
- హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- భవన నిర్మాణ పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలి
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

విద్యారణ్యపురి: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించి మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.7.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కళాశాల భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రూ.325 కోట్లు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఇంటర్ విద్యలో విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసేందుకు ఉపక్రమించగా.. కొందరు కోర్టును ఆశ్రయించడంతో ప్రక్రియలో జాప్యం జరుగుతోందన్నారు. హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఇదే కళాశాలలో చదువుకున్నారని, తాను కూడా ఈ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేశానని తెలిపారు. కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి రూ.7కోట్ల 25 లక్షల నిధులు మంజూరు చేయించామన్నారు. 20 గదులతోపాటు ప్రిన్సిపాల్, స్టాఫ్‌రూంలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, ఇతర వసతులతో మోడల్ జూనియర్ కళాశాలగా నిర్మిస్తామని చెప్పారు. సంవత్సరంలోపే భవన నిర్మాణం పూర్తిచేయించాలని ఇంజనీర్లకు సూచించారు. అంతేగాకుండా ఎప్పటికప్పుడు భవన నిర్మాణం పనులను పర్యవేక్షించాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు ప్రత్యేకంగా మరో భవనాన్ని నిర్మించనున్నామన్నారు. పక్కనే ఉన్న హైస్కూల్ భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఎంపీ పసునూరి దయాకర్, కలెక్టర్ అమ్రపాలి కాటా, తెలంగాణ రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ సీఈ మల్లేశం, ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఈ కాంతారావు, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ టి.వాసుదేవరెడ్డి, డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, కార్పొరేటర్లు జోరిక రమేష్, వీరగంటి రవీందర్, వేముల శ్రీనివాస్, టీఆర్ఎస్ మైనార్టీ నేత నయీమొద్దీన్. తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం కార్యదర్శి బాబురావు, హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగచంద్ర అధ్యాపకులు, టీఆర్ఎస్‌వీ నాయకులు పాల్గొన్నారు.

వర్షంలోనే శంకుస్థాపన కార్యక్రమం

ఓ వైపు వర్షం కురుస్తుండగానే హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ ఎడతెరిపి లేకుండా వర్షం వస్తుండగా మంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే.. హన్మకొండలోని గెస్ట్‌హౌస్‌లో నిరీక్షించారు. వర్షం ఆగకపోవడంతో కొంత ఆలస్యంగా వచ్చి శంకుస్థాపన కార్యక్రమన్ని పూర్తిచేశారు.

జిల్లా వ్యాప్తంగా వర్షం

- పంటలకు మేలు

హన్మకొండ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో శుక్రవారం వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల్లో వర్షం కురిసింది. ఈ వర్షంతో అన్ని పంటలకు మేలు జరుగుతుంది. ఈ ఏడాది సరైన వర్షాలు లేక పంటలు ఎండకు ఎండుతూ వర్షాలు కురువగానే తేరుకుంటూ ఎదుగుతున్నాయి. కాగా అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తున్నా భారీ వర్షాల జాడ లేదు. వరి నాట్లు మరింత ఆలస్యం కానున్నాయి. ఈ నెలాఖరు వరకు మాత్రమే నాట్లు వేసుకోవాల్సి ఉన్నా ఇప్పటివరకు ఆశించిన మేరకు వర్షాలు కురువకపోవడంతో చెరువులు, కుంటల్లో నీరు చేరలేదు. ఈ అల్ప పీడనంతోనైనా భారీ వర్షాలు కురుస్తాయని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. వరంగల్ అర్బన్ జిల్లాలో శుక్రవారం ఉదయం వరకు 3.5 మిల్లీమీటర్ల వర్షపాతం, వరంగల్ రూరల్ జిల్లాలో 12.6 శాతం వర్షపాతం నమోదైంది. వరంగల్ అర్బన్ జిల్లాలోని భీమదేవరపల్లిలో 1.8 మిల్లీ మీటర్లు, ఎల్కతుర్తిలో 2.8, కమలాపూర్‌లో 3.2, హసన్‌పర్తిలో 3, ధర్మసాగర్‌లో 3, హన్మకొండలో 5.2, వరంగల్‌లో 5.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే, వరంగల్ రూరల్ జిల్లాలోని పరకాలలో 14.2 మిల్లీమీటర్లు, శాయంపేటలో 9.8, గీసుకొండ 4, ఆత్మకూరు 8.6, దుగ్గొండి 17.2, నల్లబెల్లి 17.2, నర్సంపేట 25.8, ఖానాపూర్‌లో 41.8, చెన్నారావుపేటలో 11.6, వర్ధన్నపేటలో 2, రాయపర్తిలో 4.2, పర్వతగిరిలో 4.6, నెక్కొండలో 15.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

కిట్స్‌లో స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ కార్యవర్గం ఎన్నిక

హసన్‌పర్తి: కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సెంటర్‌లో కల్చరర్, ఫొటోగ్రఫీ అండ్ మీడియా, హ్యూమానిటీ, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్, లిటరరీ క్లబ్‌లు ఉంటాయి. కాగా ప్రతి క్లబ్‌కు ఒక్కో ప్రధాన కార్యదర్శిని ఎన్నుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై.మనోహర్ తెలిపారు. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని వివరించారు.

నిలిచిన తపాలా సేవలు

- మూడో రోజుకు చేరిన ఉద్యోగుల సమ్మె

హన్మకొండ: మూడు రోజులుగా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెతో ఉమ్మడి వరంగల జిల్లా వ్యాప్తంగా తపాలా కార్యకలాపాలు స్తంభించిపోయాయి. జేడీఎస్ పే కమిటీ సిఫార్సులను అమలు చేయనందుకు నిరసనగా అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా 2 లక్షల మంది ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,350 మంది తపాలా ఉద్యోగులకు గాను 1,300 మంది సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. దీంతో తపాల సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రధానంగా గ్రామాల్లో వివిధ పెన్షన్లు నిలిచిపోయాయి. ఉపాధి హామీ కూలీల చెల్లింపులు, పోస్టల్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులు, పార్సిళ్లు, ఉత్తరాల బట్వాడా, పొదుపు ఖాతాల నిర్వహణ వంటి సేవలకు అంతరాయం ఏర్పడింది.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ ప్రత్యేక ఆహ్వానితులు, తపాలా శాఖ హన్మకొండ డివిజన్ కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు.

రెడ్డీస్ ల్యాబ్ అప్రెంటీస్ శిక్షణకు అభ్యర్థుల ఎంపిక

కాజీపేట: రెడ్డీస్ ల్యాబ్ మెగా అప్రెంటీస్ శిక్షణ కోసం 62మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు అభ్యర్థుల ఎంపిక కోసం శుక్రవారం కాజీపేట ప్రభుత్వ ఐటీఐలో రెడ్డీ ల్యాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షకు జిల్లా నుంచి 162మంది హాజరయ్యారు. ఈసందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం.చందర్ పర్యవేక్షణలో 62 మందిని ఎంపిక చేశారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.8 వేల స్టైఫండ్, రవాణా, భోజన వసతి కల్పిస్తామని చెప్పారు.

ఐకమత్యంతో పండుగలు నిర్వహించుకోవాలి

- నగర వాసులకు సర్వమతాలపై గౌరవం
- మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు
- సీపీ సుధీర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

వరంగల్: అన్ని మతాలను గౌరవించుకుంటూ పండుగలను నిర్వహించుకునే గొప్ప సంప్రదాయం వరంగల్ ప్రజలకు ఉందని నగర పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు అన్నారు. ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో నవరాత్రి ఉత్సవ కమిటీ బాధ్యులు, వివిధ మతాల పెద్దలతో శాంతి పరిరక్షణ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. నగర వాసులు అన్ని పండుగలను ఐకమత్యంగా మతాలకు అతీతంగా నిర్వహించుకుంటూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రతిఒక్కరూ తమ మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలన్నారు. గణపతి ఉత్సవ కమిటీలు ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటే సదరు స్థల యాజమాని అనుమతి పత్రంతో పోలీసులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మండపాల్లో తప్పనిసరిగా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మత పెద్దలు, సీపీ సుధీర్ బాబు పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు. సమావేశంలో డీసీపీలు వేణుగోపాలరావు, వెంకన్న, వరంగల్, హన్మకొండ, వర్ధన్నపేట, మామునూరు, స్టేషన్‌ఘనపూర్, పరకాల, క్రైం ఏసీపీలు చైతన్యకుమార్, మురళీధర్, శోభన్‌కుమార్, దుర్గయ్య, సంజీవరావు, సుధీంద్ర, పూజ, మత పెద్దలు భద్రకాళి శేషు, కాజీపేట్ దర్గా ఖుస్రూపాషా, సైలానీబాబా, ఫాతిమా చర్చి ఫాదర్ బిషప్ ఉడుమలబాల, గంగు ఉపేంద్రశర్మ, అనంత మల్లయ్యశర్మ, నగర ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు సునీల్, బీజేపీ నాయకుడు గందె నవీన్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

- పండ్లు పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షుడు ఈర్మియా



పండ్లు పంపిణీ చేస్తున్నఈర్మియా, విల్సన్‌రాబర్ట్

కాజీపేట రూరల్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం హన్మకొండ హౌసింగ్‌బోర్డు కాలనీలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగాల ఈర్మియా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం స్పందన మానసిక వికలాంగుల కేంద్రంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈర్మియా మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన నేతృత్వంలో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు జన్ను విల్సన్‌రాబర్ట్, నెమలిపురి రఘు, నాగపురి దయాకర్, జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మగాని కార్తీక్ , వేలేరు మండల అధ్యక్షుడు గోదాల వీరారెడ్డి. ఐనవోలు మండల అధ్యక్షుడు దొంతి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు మడెల్ వీరన్న, రామనందసాగర్, కె.శ్రీనివాసాచారి, తాళ్ల తిమోతి, చందర్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేయించాలి

- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్యామనీరజ



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఐఓ తదితరులు

కమలాపూర్ (హుజూరాబాద్): తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా నివారణ వ్యాక్సిన్లు వేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్యామనీరజ సూచించారు. శుక్రవారం ఆమె కమలాపూర్ పీహెచ్‌సీ, విశ్వభారతి హైస్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీజిల్స్ వ్యాధి దగ్గు, తుమ్ముల ద్వారా ఒకరి నుంచి ఒకరికి సోకుతుందన్నారు. గర్భంతో ఉన్న మహిళకు రుబెల్లా సోకితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ వ్యాధులు సోకకుండా ఉండేందుకు ఎంఆర్ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో యూనిసెఫ్ పరిశీలకుడు సాజిద్‌అలీ, వైద్యాధికారి డాక్టర్ రాకేష్‌కుమార్, పీహెచ్ఎన్ సక్కుబాయి, విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ మధుబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తరాదిన కొండల మధ్య నుంచి వెళ్తున్న రైలు

ఫొటోగ్రఫీలో కొత్త పుంతలు

- రీల్ కెమెరా నుంచి డ్రోన్ వరకు
- స్మార్ట్‌ఫోన్లతో సెల్ఫీ ఫొటోగ్రాఫర్లు

హన్మకొండ చౌరస్తా : మదిలో మెదిలో వంద భావాలను ఒక్క క్లిక్‌తో తీసే ఫొటో వ్యక్తీకరస్తుందనేది నానుడి. మధుర జ్ఞాపకాలు, చేదు అనుభవాలను ఒడిసిపట్టి భావితరాలకు అందించే తియ్యని చిత్రమే ఫొటో. ప్రతి ఒక్కరి జీవితంలో అలాంటి అనేకమైన జ్ఞాపకాలను అందించే ఫొటోలకు ఒకరోజు కేటాయించారు. అదే నేటి ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం.. సుమారు ఐదు దశాబ్దాల క్రితం ఫొటో దిగడం గొప్ప విషయం. అందుకు ప్రత్యేక కార్యచరణ. అందుకు తగ్గ అలంకరణ అబ్బో పెద్ద తతంగమే. మరీ ఇప్పుడు క్షణానికో ఫొటో.. నిమిషానికో తీరుగా యువత ఫొటో తీసుకుంటూ ఫొటోగ్రఫీని కొత్తపుంతులు తొక్కిస్తున్నారు.

ప్రపంచ మేటి ఫొటోగ్రాఫర్ హిచ్‌కాక్ ఫొటోల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఆ తర్వాత ఆ స్థాయిలో ఫొటోగ్రాఫర్లు అనేక మంది ఈ వృత్తిలో రాణించారు.. రాణిస్తూనే ఉన్నారు. అయితే ఇటీవల వచ్చిన స్మార్ట్‌ఫోన్లతో ఎవరికి వారే స్వయం ఫొటోగ్రాఫర్లుగా తయారయ్యారు.

‘సెల్ఫీ’ గ్రాఫర్లు...

స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరూ సెల్ఫీ ఫొటోగ్రాఫర్లుగా మారారని చెప్పొచ్చు. కొత్తగా కనిపించిన ప్రతి దృశ్యాన్ని స్మార్ట్ ఫొన్లతో బంధించేందకు యువత ఆసక్తి కనబరుస్తోంది. సోషల్ మీడియా వచ్చాక ఫొటోలను తీయడంలో తమదైన ముద్ర వేసుకుంటున్నారు.

కాలానికనుగుణంగా...

మారుతున్న ఆధునిక కాలంలో ఫొటోగ్రఫీ సైతం సాంకేతికతను అందిపుచ్చుకుంది. వివాహాది, శుభకార్యాల్లో ఫొటోలు స్టేటస్ సింబల్‌గా మారాయని చెప్పొచ్చు. ఖర్చుకు వెనుకాడని అనేక మంది పెళ్లిలలో ప్రత్యేకంగా ఫొటోలను తీయిస్తున్నారు. దీంతో డిజిటల్ కెమెరాలతో పాటు డ్రోన్, క్రేన్ సాయంతో ఫొటోలను మరింత అందంగా తీసి అందిస్తున్నారు.

ఇరవై మూడేళ్లుగా పనిచేస్తున్నా...



చిన్నప్పటి నుంచి ఫొటోగ్రాఫర్ కావాలని కోరిక ఉండేది. పదో తరగతి పూర్తి కాగానే కెమెరా కొనుక్కున్నాను. సీనియర్ ఫొటోగ్రాఫర్ల ద్వారా మెళకువలు నేర్చుకున్నాను. 1995లో కెరియర్ ప్రారంభించిన ఇప్పటి వరకు వెనక్కి తిరిగి చూసుకోలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని పనిచేస్తున్నా.

- వాడిక అనిల్ (సత్య), కుమార్‌పల్లి మార్కెట్

సాక్షి ఫొటోగ్రాఫర్‌కు రాష్టస్థాయి అవార్డు



గోవర్ధనం వేణుగోపాల్

జనగామ అర్బన్ : జనగామ జిల్లా సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ గోవర్ధనం వేణుగోపాల్‌కు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలో కేటగిరి–2 నుంచి ఆయన తృతీయ బహుమతి గెలుచుకున్నారు. హైదరాబాద్ స్టేట్ గ్యాలరీ ఆర్ట్స్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, మదాపూర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించనున్న అవార్డు ప్రదానోత్సవంలో రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్‌తో పాటు డాక్టర్ కె.వి రమణాచారి (రిటైర్డ్ ఐఏఎస్, ప్రభుత్వ సలహదారుడు) తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు.

కేఎస్‌ఆర్ గార్డెన్ లో వేడుకలు

ఖిలా వరంగల్ : ప్రపంచ ఫొటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా వరంగల్ ఫొటోగ్రాఫర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని కేఎస్‌ఆర్ గార్డెన్‌లో శనివారం వేడుకులు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు రవి తెలిపారు. పెద్ద సంఖ్యలో ఫొటోగ్రాఫర్ల తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అవకాశాలు తగ్గుముఖం..

- ఉపాధి కోల్పోతున్న ఫొటోగ్రాఫర్లు
- సాంకేతిక పరిజ్ఞానం పెరుగుదలే కారణం
- నేడు ప్రపంచ ఫొటోగ్రాఫర్ దినోత్సవం



ఖిలా వరంగల్ : ఒక్కప్పుడు మధ్య తరగతి మనిషికి ఫొటో స్టుడియోలు ఓ జీవనాధారంగా ఉండేది. కానీ, కాలానుగుణంగా వచ్చిన మార్పుల వల్ల మార్పుల వల్ల ప్రస్తుతం ఫొటోగ్రాఫర్ల కుటుంబాలు దైనస్థితిలో జీవనాన్ని సాగిస్తున్నాయి. ఏ రోజుకారోజు వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం నిత్యం ఒక సరికొత్త టెక్నాలజీతో మోడల్ కెమెరాలు, ఫోన్లు మార్కెట్‌కు వస్తున్నాయి. కంప్యూటర్, కలర్ ప్రింట్ ఇంట్లో ఉంటే చాలు ఆధునాతనమైన ఫొటోలు, వీడియో, రికార్డింగ్ వంటి ఎన్నో సరికొత్త టెక్నాలజీని జోడించి ఫొటోలు సృష్టిస్తున్నారు. మొదట్లో ఫొటోగ్రఫీ మాన్యువల్‌గా ఉండేది. ఫిల్మ్ ద్వారా ఫొటోలు తీసి కెమికల్స్‌ను వినియోగించి ఫొటోలను డెవలప్ చేసేవారు. దీనికి ఫొటో తీసినప్పటి నుంచి పేపర్‌పై చిత్రం ఏర్పడే వరకూ కొంత సమయంతో కూడిన ఓ విధానం ఉండేది. ఫొటోగ్రాఫర్ కావాలనుకున్న వారు ఈ విధానాన్ని నేర్చుకునేందుకు ఓ పెద్ద స్టూడియోలో పని చేయాల్సి వచ్చేది. పనిలో చేరినప్పటి నుంచి షాపు ఓనరు చెప్పే ప్రతి పనిచేస్తూ అష్టకష్టాలు పడేవారు. ఈ కష్టాలకు ఓర్చి కొన్ని సంవత్సరాలకు వారు ఫొటోగ్రాఫర్ ఆయ్యేవారు. అయినప్పటికీ వారు పడిన కష్టాలకు గుర్తింపుతో పాటు వారి జీవన విధానం కూడా మెరుగుపడేది.

కనుమరుగైన బ్లాక్ అండ్ వైట్

గతంలో బ్లాక్ అండ్ వైట్ ఫొటోగ్రఫీ అందుబాటులో ఉండేది. ఫొటోలు తీయించుకోవాలని కస్టమర్లు రీలు కెమెరాలో ఫొటోలు తీయించి డెవలప్ చేయించుకునే వారు. దీనికి రెండు మూడు రోజుల సమయం పట్టేది. అయినా వేరే ఆవకాశం లేకపోవడంతో కస్టమర్లు తప్ప దన్నట్టుగా వేచి చూసేవారు. దీంతో ఫొటోగ్రాఫర్లకు మంచి డిమాండ్ ఉండేది. మారుతున్న కాలానుగుణంగా బ్యాక్ అండ్ వైట్ ఫొటోకు బదులుగా కలర్ ఫొటో రాకతో పనిలో మార్పులు చోటు చేసుకున్నాయి. బ్యాంక్ అండ్ వైట్ ఫొటోగ్రఫీ పూర్తి ఆదృశ్యమైంది.

ఉపాధి తగ్గింది.



గతంలో ఏ శుభకార్యమైనా ఫొటోలు తీసేందుకు తప్పనిసరిగా ఫొటోగ్రాఫర్‌ను పిలిచే వారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కలర్ డిజిటల్‌లో అనేక రకాల విడియో కెమెరాలు, 26 మెగాఫిక్చర్ మొబైల్స్ రావడంతో మాకు ఆధరణ తగ్గింది.

- పత్తిపాక ఆరుణ్, రంగశాయిపేట

2000 నుంచి డిజిటల్....

అయితే మాన్యువల్ ఫొటోలకు స్వస్తి పలుకుతూ 2000లో డిజిటల్ ఫొటోగ్రఫీ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి ఫిల్మ్ కెమెరాలకు బదులుగా మెమోరీ కార్డు ఉన్న కెమెరాలు అందుబాటులోకి రావడం, ఫిల్మ్ ఫొటో విధానానికి ప్రస్తుత డిజిటల్ విధానానికి ఏ మాత్రం పొంతన లేదు. ఆ ఫైగా ఫొటోగ్రఫీ ఓ కోర్సుగా భావించి ఇన్‌స్టిట్యూట్‌లు అందుబాటులోకి రావడంతో ఫొటోగ్రఫీ నేర్చుకోవడం అత్యంత సులువుగా మారింది. అధిక సంఖ్యలో స్టూడియోలు ఏర్పాటుకు ఈ డిజిటల్ వ్యవస్థ చాలా ప్రాధాన్యం వహించింది. ఆధునాతన టెక్నాలజీతో పనులు వేగవంతం, సులువుగానూ జరుగుతున్నా.. ఫొటోగ్రాఫర్ల జీవన విధానం గాడి తప్పడానికి డిజిటల్ ఫొటోగ్రఫే ప్రధాన కారణంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



దర్పణం : చెరువులో ప్రకృతి దృశ్యం



వి‘చిత్రం’ : పచ్చటి పంటపొలంలో ఎండిన ప్రూను



పొట్ట
గంగి
చేస్తు
- మ
సాక్షి
మహ

బ











చిరుజల్లులో చిట్టి తల్లితో..

సాలీడు గూడులో మంచు బిందువులు



పందెం కోళ్లు..

- గోవర్ధనం వేణుగోపాల్, సాక్షి ఫొటోగ్రాఫర్, జనగామ



రంగుల కేళి...




గిరిజన నృత్యం..

- పిల్లి సతీశ్, ఫొటోగ్రాఫర్, మానుకోట



తొలకరి వేళ..
నింగినేల ఒకటాయె..

- గుర్రం సంపత్‌గౌడ్, సాక్షి ఫొటోగ్రాఫర్, జయశంకర్ భూపాలపల్లి



18mul352-330124.tif

ఏటూరునాగారం జాతీయ రహదారిపై పచ్చని ప్రకృతి తోరణం
- అలువాల శ్రీనివాస్, ఏటూరునాగారం



...కూటి కోసం : ...రెద్దులతో విన్యాసం ...న్న యువకుడు

...రళీమోహన్ ...క్షి ఫొటోగ్రాఫర్, ...హబూబాబాద్

...తుకు : గిరిజనుల జీవన చిత్రం



జీవితంలో ఏదో ఒక సందర్భంలో మధుర క్షణాలు, చేదు అనుభవాలు అలా వచ్చిపోతుంటాయి. గడిచిన కాలం తీయని అనుభూతుల్ని మిగిల్చి వేగంగా సాగిపోతూ ఉంటుంది. అయితే.. ఆ జ్ఞాపకాలను తిరిగి ప్రత్యేక్షంగా చూసుకున్నప్పుడు పొందే ఆనందం వర్ణించలేనిది. మధుర స్మృతులను బంధించి తిరిగి మన కళ్లెదుట ఆవిష్క రిచే శక్తి ఫొటోగ్రఫీకే సాధ్యం.. అలాంటి మధుర చిత్రాలు ఈ ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా మీ కోసం...
- సాక్షి, నెట్‌వర్క్

చిత్రం..



సోయగం : ములుగులోని ప్రకృతి అందాలు

- సదాశివుడు, ఫొటోగ్రాఫర్

రేపు 'విలువలతో కూడిన విద్య'పై సదస్సు



మాట్లాడుతున్న జేవీ రమణమూర్తి

హన్మకొండ చౌరస్తా: ఈ నెల 20, 21 తేదీల్లో 'విలువలతో కూడిన విద్య' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు శ్రీరామ కృష్ణ సేవా సమితి హన్మకొండ శాఖ ప్రధాన కార్యదర్శి జేవీ రమణమూర్తి తెలిపారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన తెలియజేశారు. మొదటి రోజు బాలసముద్రంలోని సామాజగన్మోహన్‌రెడ్డి భవనం లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉపాధ్యాయుల సదస్సు ఉంటుందని తెలిపారు. రెండో రోజు సోమవారం హంటర్‌రోడ్‌లోని విష్ణుప్రియ గార్డెన్‌లో 6 నుంచి పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న, కేఎంసీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రధాన వక్తలుగా విజయవాడ రామకృష్ణ మఠం స్వామిజీ సేవ్యానంద మహరాజ్, డాక్టర్ నందివాడ అనంత లక్ష్మీ పాల్గొననున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 99495 53180, 77022 63595 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. సమితి ఉపాధ్యక్షుడు శివకామేశ్వర్, సహాయ కార్యదర్శి డాక్టర్ వెంకటేశ్వర్లు, నిర్వాహకులు స్వరూప పాల్గొన్నారు.

ఫారెస్టు ఉద్యోగాలపై అవగాహన సదస్సు..

హన్మకొండ: ఫారెస్టు శాఖలో ఉద్యోగాల భర్తీపై హన్మకొండ కిషన్‌పురలోని ప్రొఫెసర్ జయశంకర్ ఇన్‌స్టిట్యూట్‌లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ డైరక్టర్ మల్లోజ్ సత్యనారాయణచారి తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన నూతన సిలబస్, పోటీ పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలి, ఏఏ సబ్జెక్టులు ఎంచుకోవాలి, పరీక్ష విధానంపై అనుభవజ్ఞులైన నిపుణులతో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సదస్సుకు హాజరైన అభ్యర్థులకు నూతన సిలబస్ బుక్‌లెట్‌ను అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9908797575 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

డెంగీతో బాలుడి మృతి

న్యూశాయంపేట: ఖిలావరంగల్ మండలం ఆరో డివిజన్ పెన్షన్‌పురకు చెందిన మట్టపల్లి సాయిచరణ్(8) గురువారం అర్ధరాత్రి డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. రెండు రోజుల క్రితం సాయిచరణ్‌కు జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు ఎంజీఎంకు తరలించగా గురువారం రాత్రి ఆరోగ్యం విషమించి మృతి చెందాడు. సాయిచరణ్ పెన్షన్‌పుర ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. తండ్రి విజయ్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఒక్కగానొక్క కొడుకు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. బాలుడి కుటుంబాన్ని స్థానిక కార్పొరేటర్ చింతల యాదగిరి, టీఆర్ఎస్ నాయకులు పోశాల సదానందం, జోగిరెడ్డి, రాని డానియల్, జయశంకర్, చంద్రమౌళి పరామర్శించారు.

నెల రోజుల్లో భవనాల ఫైళ్లు క్లియర్ చేయాలి

- డీపీఎంఎస్ లాగిన్‌లను విస్తృతం చేస్తాం
- నాలా పరిరక్షణకు చర్యలు
- రాష్ట్ర టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ కె.విద్యాధర్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీటీసీపీ డైరెక్టర్ విద్యాధర్

వరంగల్ అర్బన్: డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(డీపీఎంఎస్) ద్వారా నూతన భవన నిర్మాణ అనుమతి ఫైళ్లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని, నెల రోజుల్లోగా వాటిని క్లియర్ చేయాలని రాష్ట్ర టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్(డీటీసీపీ) డైరెక్టర్ కె.విద్యాధర్ ఆదేశించారు. శుక్రవారం వరంగల్ మహా నగరపాలక సంస్థ కౌన్సిల్‌హాల్‌లో వరంగల్ రీజినల్ స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారుల సమావేశం జరిగింది. వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని కార్పొరేషన్, మునిసిపాలిటీ, నగరపంచాయతీల టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. మునిసిపాలిటీల వారీగా నూతన భవనాల అనుమతులు, డీపీఎంఎస్ సిస్టమ్ ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులు, రోడ్ల విస్తరణ, లేఅవుట్లు, అనధికార లేఅవుట్లు, అక్రమ కట్టడాలు, ప్రకటనల పన్నుల వసూళ్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీపీఎంఎస్ విధానం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్నచిన్న కారణాలతో దరఖాస్తులను తిరస్కరించడం సరికాదన్నారు. డీపీఎంఎస్ అమలులో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ ముందంజలో ఉందన్నారు. సిటిజన్ చార్టర్ ప్రకారం నెల రోజుల్లోగా భవన నిర్మాణ అనుమతి ధృవీకరణ పత్రాలను జారీ చేయాలన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ భవన నిర్మాణ అనుమతుల జాప్యంపై సీరియస్‌గా ఉన్నారని.. డ్రాఫ్టు మాస్టార్ ప్లాన్‌లను ఆరు నెలల్లోగా అందజేయాలని సూచించారు. జూలై 7 నుంచి కొత్త సాఫ్ట్‌వేర్‌ను అమల్లోకి తెచ్చామని, ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం అవుతుందని ఆయన అన్నారు. వరద ముంపులో ఉన్న నాలాలను పరిరక్షించాలని కోరారు. కొన్ని విధులలో అప్రమత్తంగా ఉంటూ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.

రివైజ్డ్ మాస్టర్ ప్లాన్‌లు తయారు చేయాలి..

పట్టణాలు, నగరాల దశ దిశ నిర్దేశాన్ని ప్రతిబింబించేలా ప్రిపరేషన్ ఆఫ్ రివైజ్డ్ మాస్టర్ ప్లాన్‌ల ముసాయిదాలను ఆరు నెలల్లోగా తయారు చేయాలని డైరెక్టర్ సూచించారు. 2018 మార్చిలోగా పూర్తికావాన్నారు. ఏ పట్టాణానికైనా అయువు పట్టు మాస్టర్ ప్లాన్ అని అన్నారు. ప్రతి ఏటా జరిగే అభివృద్ధిని, విస్తరణను దృష్టిలో పెట్టుకొని మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు, చేర్పులు చేయాలన్నారు. పరిశ్రములు ఏ ప్రాంతంలో ఉండాలి? వాణిజ్య సముదాయాలు ఎటు వైపు జరగాలి. జంక్షన్ల ముస్తాబు, అభివృద్ధి ప్రణాళికలు పక్కాగా ఉండాలన్నారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా వరంగల్‌కు విచ్చేసిన విద్యాధర్‌కు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. సమావేశంలో వరంగల్ ఇన్‌చార్జి రీజినల్ డైరెక్టర్ ఎ.కోదండరావి ఎరెడ్డి, గ్రేటర్ వరంగల్ సిటీ ప్లానర్ చంద్రిక, అయా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

సామూహిక సెలవుల దారిలో..

- పదోన్నతులపై ఇన్‌స్పెక్టర్ల అసహనం
- ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధం

వరంగల్: పోలీస్‌శాఖలో పదోన్నతుల రగడ సామూహిక సెలవు పెట్టే వరకు వెళ్తోంది. 1991వ బ్యాచ్‌కు చెందిన పలువురు ఇన్‌స్పెక్టర్లు శుక్రవారం ఒక రహస్య ప్రదేశంలో సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వరంగల్ జోన్ పరిధిలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్‌కు చెందిన సుమారు 70 మంది ఇన్‌స్పెక్టర్లు పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి వేచి చూస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ జోన్ పేరుతో 1991 బ్యాచ్ కంటే జూనియర్లు పదోన్నతులు పొందారు. ఈ విషయంపై వరంగల్ జోన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో పదోన్నతులను సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని తీర్పు వచ్చింది. దీనికి తోడు ఇన్‌స్పెక్టర్ల సీనియారిటీకి సంబంధించిన జాబితాను కోర్టుకు సమర్పించాలని ఆదేశాలు జారీ కావడంతో రాష్ట్రంలోని పోలీసు ఉన్నతాధికారులు ఆగమేఘాలపై డీపీసీ ఏర్పాటు చేసి పదోన్నతుల జాబితాను రూపొం దించారు. దీంతో తమకు పదోన్నతులు వస్తాయన్న ఆశతో 1991 బ్యాచ్ ఇన్‌స్పెక్టర్లు మూడు నెలలు వేచి చూశారు. చివరకు రెండు రోజుల క్రితం పోలీస్ శాఖ పదోన్నతుల ఫైలును సీఎస్ ఆమోదంతో హోంశాఖకు పంపించారు. అక్కడ ఈ జాబితాను తిప్పి పంపడంతో మళ్లీ పదోన్నతుల రగడ మొదటికి వచ్చింది. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్న నిర్ణయానికి ఇన్‌స్పెక్టర్లు వచ్చినట్లు తెలిసింది. అందులో భాగంగా సామూహిక సెలవులకు సిద్ధమైనట్లు సమాచారం.

పట్టు రైతులను ప్రోత్సహిస్తాం

- నేత కార్మికులను ఆదుకుంటాం
- రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు మదన్‌మోహన్



అడవిలో మద్దిమొక్కలపై దసిలిపట్టు పురుగులను పరిశీలిస్తున్న అధికారులు

మహదేవపూర్(మంథని): రాష్ట్రంలో అరుదుగా తయారయ్యే దసిలిపట్టును ముందు తరాలకు అందించేందుకు పట్టు రైతులను ప్రోత్సాహిస్తామని, పట్టు నేత కార్మికులను ఆదుకుంటామని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు మదన్‌మోహన్ అన్నారు. మహదేవపూర్ శివారు అడవిలో గిరిజనులు మద్ది చెట్లపైన పెంచుతున్న దసిలిపట్టు పురుగులను శుక్రవారం ఆయన పరిశీలించారు. దసిలిపట్టు నేతకార్మికుల కాలనీకి వెళ్లి మగ్గాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దసలిపట్టు పురుగులను అడవిలో పెంచుతున్న పట్టు రైతులకు మరింత లబ్ధి చేకూరేలా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసందానం చేశామన్నారు. దీంతో పట్టు రైతులకు 140 రోజలు పనిదినాలు కల్పిస్తామని, భార్యభర్తలిద్దరికీ 180 రోజులు పని కల్పించి రోజూ రూ.145 వేతనం ఇస్తామన్నారు. విత్తనాలు, పునుగు మందులు, అవసరమైన పనిముట్లు సబ్సిడీపై సరఫరా చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షతకు గురైన దసిలిపట్టు పరిశ్రమను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. పట్టు నేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టామని, మహదేవపూర్ నేత కార్మికులకు 75 శాతం సబ్సిడీపై షెడ్లు, దారం తీసే రీలింగ్ మిషన్‌లు సరఫరా చేస్తామన్నారు. ఈ నెల 27 నుంచి 30 వరకు హైదరాబాదులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించే పట్టు ప్రదర్శనలో దసలిపట్టుకు ప్రత్యేకంగా మూడు స్టాల్‌లను ఉచితంగా ఇస్తామన్నారు. ఆయన వెంట పట్టు పరిశ్రమ శాఖ కరీంనగర్ ఏడీ దేవేందర్‌రావు, వరంగల్ ట్రైకార్ సబ్‌ప్లాన్ మిషన్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మహేందర్, టెక్నికల్ అధికారి బాపు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు చిలుకోడు విద్యార్థినులు



ఖోఖో పోటీలకు ఎంపికైన సంధ్య, పోనిక

డోర్నకల్: రంగారెడ్డి జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని చిలుకోడు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ నెల 6న వరంగల్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో చిలుకోడు జెడ్పీహెచ్‌ఎస్ 9వ తరగతి విద్యార్థినులు ఏ.సంధ్య, టి.పోనిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతున్న 51వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీల్లో వీరు పాల్గొననున్నారు. హెచ్‌ఎం ఎం.ఐలయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రామ్మూర్తి, నగేష్, శ్రీనివాసరావు వారిని అభినందించారు.

వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్



సిబ్బందితో మాట్లాడుతున్న జ్యోత్స్న

ములుగు రూరల్: మండలంలోని జాకారం మినీ గురుకులం, కస్తూర్బా, లిటిల్ ఫ్లవర్ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది వేస్తున్న ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ జోత్స్న శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇచ్చిన టార్గెట్ ప్రకారం విద్యార్థులకు వ్యాక్సిన్ అందించాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యాక్సిన్‌తో ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించవచ్చన్నారు. కార్యక్రమంలో రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యుడు చందూనాయక్, వైద్య సిబ్బంది ఎండి.ఫయాజ్ మహ్మద్, హెచ్‌ఈఓ పోతరాజు, ఏఎన్ఎం తిరుమల పాల్గొన్నారు.

పూజ మందిరానికి స్థలం కేటాయించాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలో సమ్మక్క ఎదురుకోలు పూజ మందిరానికి రెండెకరాల స్థలం కేటాయించాలని సమ్మక్క–సారలమ్మ పూజారులు శుక్రవారం తహసీల్దార్ పొదెం లక్ష్మయ్యకు వినతిప్రతం సమర్పించారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడుతూ.. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే మహా జాతర సందర్భంగా చిలకల గుట్ట నుంచి సమ్మక్కతల్లిని గద్దెకు తీసుకువచ్చే క్రమంలో ఎదురుకోలు పూజ మందిరంలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మందిరం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని మందిరానికి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో కొక్కెర కృష్ణయ్య, మేడారం జాతర మాజీ చైర్మన్ ఆలం రామ్మూర్తి, సిద్దబోయిన మునేందర్, లక్ష్మణ్‌రావు, భోజరావు పాల్గొన్నారు.

గతమెంతో ఘనం

- ప్రస్తుతం పడిపోతున్న ప్రమాణాలు
- 42వ వసంతంలోకి అడుగిడుతున్న కేయూ
- నేడు కేయూ ఆవిర్భావ దినోత్సవం

కేయూక్యాంపస్: కాకతీయ విశ్వ విద్యాలయం ఆవిర్భవించి శనివారం నాటికి 41 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. గతంతో ఘనం అన్నట్లు కాకతీయ విశ్వ విద్యాలయం తన ప్రాభవాన్ని కోల్పోతూ 42 వ వసంతోలోకి అడుగిడుతోంది. 1976 అగస్టు 19న కాకతీయ యూనివర్సిటీ ఆవిర్భవించింది.



స్టడీ సెంటర్లు.. సేవలు

అంబేద్కర్ స్టడీసెంటర్, ఉమెన్స్ స్టడీసెంటర్, ప్లేస్‌మెంట్‌సెల్, స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ గైడెన్స్‌సెల్ సెంటర్, గాంధీయన్ స్టడీసెంటర్ లు విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్నాయి. ఎన్ఎస్ఎస్ లో భాగంగా 350కి పైగా యూనిట్లు, 35 వేల మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా సేవలందిస్తున్నారు. ఇంటర్నెట్ లైబ్రరీతో పాటు పలు సౌకార్యాలు ఉన్నప్పటికీ ఇప్పుడు విశ్వవిద్యాలయం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది.

హాస్టళ్లపై నిత్యపోరాటం..

విశ్వవిద్యాలయంలో మెస్‌లు, హాస్టళ్ల నిర్వహణ అధ్వానంగా మారడంతో విద్యార్థులు ఈ సమస్యల పరిష్కారానికి నిత్యపోరాటాలు చేయాల్సి వస్తోంది. ఎంఫిల్, పీహెచ్‌డీ అవార్డులు కొనసాగుతున్నా నాణ్యమైన పరిశోధన జరగడం లేదు.

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర

కేయూకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తెలంగాణ సాధనలో భాగస్వాములయ్యారు. దీని ప్రభావం కూడా విశ్వవిద్యాలయంపై పడింది.

పాలకమండలి నియామకం లేదు..

విశ్వవిద్యాలయ ఆలనపాలన చూడాల్సిన పాలక మండలి నియమకంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించకపోవడంతో పాలన గాడితప్పింది. వీసీగా ప్రొఫెసర్ సాయన్న వచ్చి ఏడాది గడిచినా పాలన గాడి అస్తవ్యస్తంగానే ఉంది. నిత్యం విద్యార్థులు, ఉద్యోగులు ఆందోళనలు కొనసాగుతునే ఉన్నాయి. ఇటీవల కాన్వకేషన్ నిర్వహించాల్సి ఉన్నా విద్యార్థుల ఆందోళనతో దానిని వాయిదా వేశారు.

టీచింగ్, నాన్‌టీచింగ్ నియామకాలు లేవు

విశ్వవిద్యాలయం పరిధిలో 391 టీచింగ్ పోస్టులుండగా ప్రస్తుతం 228 ఖాళీగా ఉన్నాయి. నాన్ టీచింగ్‌లో రెగ్యులర్ 650 పోస్టులుండగా 440 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. 750 మందికిపైగా లంప్సమ్, దినసరి వేతన ఉద్యోగులు పనిచేస్తున్నారు.1992 తర్వాత నాన్‌టీచింగ్ నియమాకాలు జరగలేదు.

న్యాక్ ఏ గ్రేడ్ కోసం కృషి

గతంలో యూనివర్సిటీకి న్యాక్ ఏగ్రేడ్ ఉండేది. కాలగమనంలో అది కోల్పోగా 2014లో రీ అక్రిడిటేషన్‌కు వెళ్లాల్సి ఉన్నా ఇప్పటివరకు వెళ్లలేదు. దీంతో యూజీసీ నిధులు నిలిచిపోయాయి. ఈనెల 28, 29, 30 తేదీల్లో న్యాక్ టీం కేయూలో సందర్శించబోతోంది. ఈ నేపథ్యంలో పలు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఇంజనీరింగ్ కళాశాలల్లో అనేక సమస్యలు

యూనివర్సిటీ పరిధిలో నాలుగు సంవత్సరాల క్రితం భూపాలపెల్లి, జనగామ, మహబూబాబాద్ పీజీ సెంటర్లు కొత్తగా ఏర్పాటైనా వాటికి భవనాలు లేవు. రెగ్యులర్ అధ్యాపకులు లేరు. కేయూ పరిధిలో ఉన్న రెండు ఇంజనీరింగ్ కళాశాలల్లో అనేక సమస్యలున్నాయి. దూర విద్య ఎస్‌డీఎల్‌సీఈ పరిస్థితి అధ్వానంగా మారింది. వీటి నిర్వహణలో లోపాల కారణంగా డెబ్ చాలా కోర్సులకు అనుమతి రద్దు చేసింది.

కేయూలో నేడు సింపోజియం

కాకతీయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కేయూ రిటైర్ట్ టీచర్ల సంఘం ఆధ్వర్యంలో 'తెలంగాణలో ఉన్నత విద్య' అనే అంశంపై ఒకరోజు సింపోజియం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఉదయం 10.30ని.లకు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల సెమినార్‌హాళ్లో నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ టి పాపిరెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

పడిపోతున్న విద్యా ప్రమాణాలు

కేయూలో విద్యాబోధన, పరిశోధన గతంలో చాలా నాణ్యంగా ఉండేది. ఇక్కడ విద్యాభ్యాసం చేసిన వాళ్లు చాలా గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారు. విప్లవ ఉద్యమాలకు సైతం ఈ యూనివర్శిటీ పురుడు పోసింది. కాని విశ్వవిద్యాలయ ప్రమాణాలు నేటు అధ: పాతాళానికి పడిపోయాయి. 1980-1990-1995 వరకు విశ్వ విద్యాలయంలో ప్రమాణాలు ఉన్నతంగానే ఉన్నా తదనంతరం యూనివర్శిటీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా విశ్వవిద్యాలయం ప్రతిభ మసకబారుతో వస్తోంది. విశ్వవిద్యాలయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకునే విశయంలో ఉదాసీనంగా వ్యవహరించడమే దీనికి కారణం. డిగ్రీ, పీజీ, ఇతర ప్రవేశ పరీక్షల్లో జరుగుతున్న అవకతవకాలు కూడా దీనికి కారణం. రెగ్యులర్‌కోర్సులతోపాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు సైతం పెరుగుతున్నా నాణ్యమైన బోధన కొరవడింది.

11 జిల్లాలకు ప్రాతినిధ్యం

వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో విశ్వవిద్యాలయం సేవలు విస్తరించి ఉండగా కొత్త జిల్లాల ఏర్పాట్లు 11 జిల్లాల విద్యార్థులు ఈ యూనివర్సిటీ పరిధిలో వస్తున్నారు. శాతవాహన యూనిర్సిటీ ఏర్పాటుతో కరీంనగర్ జిల్లా కేయూ పరిధి నుంచి తొలగిపోయింది. 1968 నుంచి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో పీజీ సెంటర్‌గా ఉన్న కేయూ తెలుగు, ఇంగ్లిష్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఎకానామిక్స్, ఫార్మసీ విభాగాలతో 1976లో విశ్వవిద్యాలయంగా అవతరించింది. ప్రస్తుతం కేయూ పరిధిలో 299 ప్రభుత్వ, ఏయిడెడ్, ప్రైవెట్, మూడు అటానమస్ డిగ్రీ కాలేజీలు ఉండగా 76 పీజీ, 25 ఫార్మసీ, 48 బీఈడీ, 4 ఎంఈడీ, 7 ఇంజనీరింగ్, 23 ఎంబీఏ, 5 ఎంసీఏ 3 ఎల్ఎల్‌బీ, 4 ఫిజికల్ ఎడ్యూకేషన్ కళాశాలలు ఉన్నాయి. దీని పరిధిలో సుమారు రెండు లక్షల మంది డిగ్రీ విద్యార్థులండగా మిగితా అన్ని కోర్సులు వేల మంది విద్యార్థులు చుదువుకుంటున్నారు.

ఆశ్రమ పాఠశాలలో మాక్ పార్లమెంట్



సైనిక అమరవీరులకు నివాళులర్పిస్తున్న పార్లమెంట్ సభ్యులు



నృత్యాలను తిలకిస్తున్న విద్యార్థులు

- హాజరైన ఉమ్మడి జిల్లా విద్యార్థులు

ఏటూరునాగారం(ములుగు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో శుక్రవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఆశ్రమ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు ఈ కార్యక్రమానికి భారీగా హాజరయ్యారు. విద్యార్థులు పార్లమెంట్ స్పీకర్, ప్రధాన మంత్రి, ఎంపీలుగా వ్యవహరించి పలు అంశాలపై చర్చించారు. పార్లమెంట్ ఆవశ్యకత తెలియజేసేలా ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో ఇగ్నినైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి విద్యార్థులు నిర్వహించిన మ్యాజిక్, డాన్సులు, నాటికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.



పార్లమెంట్‌లో మాట్లాడుతున్న స్పీకర్

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం

- వరంగల్ రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

కేయూ క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2017-2018 విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలులోనికి వచ్చిందని విద్యార్థులకు సిలబస్ భారం తగ్గనుందని విశ్వ విద్యాలయం వరంగల్ రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ వై వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీబీసీఎస్ సిస్టమ్‌పై ఇప్పటికే కౌన్సిలర్లకు అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. విద్యార్థుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని యూజీసీ ఉత్తర్వుల మేరకు యూనివర్సిటీ సీబీసీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయన్నారు.ఈనెల 24 వరకు గడువు ఉందన్నారు. సమావేశంలో డాక్టర్ ఆదిరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

కాళేశ్వరం పార్కును సందర్శించిన కన్జర్వేటర్

- కైలాసవనం అభివృద్ధి కోసం పరిశీలన
- రూ.కోటితో పనులు చేపట్టేందుకు చర్చ



పార్కును పరిశీలిస్తున్న అధికారులు

కాళేశ్వరం(మంథని): మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గతేడాది నిర్మించిన కైలాసవనం పార్కు అభివృద్ధిని వరంగల్ అటవీశాఖ కన్జర్వేటర్ ఏ.జే. అక్బర్, జయశంకర్‌భూపాలపల్లి డీఎఫ్‌ఓ రవికిరణ్ పరిశీలించారు. శుక్రవారం ఇక్కడికి వచ్చిన అధికారులు తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తులు, సందర్శకుల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. కాళేశ్వరాలయానికి ప్రభుత్వం కేటాయించిన రూ.25 కోట్ల నిధుల నుంచి పార్కు అభివృద్ధికి కోటి రూపాయాలు ఇవ్వనున్నారు. పార్కుకు ముక్తి వనం అని పేరుపెట్టాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. అధికారులు ఇక్కడి నుంచి మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పార్కుకు వెళ్లినట్లు సమాచారం. వారి వెంట మహదేవపూర్ ఎఫ్‌డీఓ వజ్రారెడ్డి, డీఆర్‌ఓ సుప్రియ, ఎఫ్‌బీఓ లక్ష్మణ్ ఉన్నారు.

మన వరంగల్ పశ్చిమ
సాక్షి వరంగల్ అర్బన్
శనివారం | ఆగస్టు | 19 | 2017



ఇంటర్వ్యూ

పేరు : ఐఎస్ఆర్.మూర్తి
కాజీపేట రైల్వే సీసీఎస్ఆర్
అంశం : రైల్వే టికెట్ల వివరాలు



కాజీపేట రూరల్: రైల్వే ప్రయాణం రిజర్వేషన్ టికెట్ కోసం ప్రయాణికులు 120 రోజుల ముందు స్లీపర్‌క్లాస్ రిజర్వేషన్ టికెట్, 3 రోజుల ముందు జనరల్ టికెట్ తీసుకోవచ్చని కాజీపేట రైల్వే ఛీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్ ఐఎస్ఆర్.మూర్తి అన్నారు.

ప్రశ్న: కాజీపేట జంక్షన్‌లో ఎన్ని టిక్కెట్ కౌంటర్లు ఉన్నాయి?

జవాబు: కాజీపేటలో 5 టిక్కెట్ బుకింగ్ కౌంటర్లు ఉన్నాయి. వీటిలో 5 యూటీఎస్, 3 ఏటీవీఎం సెంటర్లు, ఒక రిజర్వేషన్ టికెట్ కౌంటర్ ఉంది.

ప్రశ్న: తత్కాల్ టికెట్ సమయం ఎప్పుడెప్పుడు?

జవాబు: తత్కాల్ టికెట్ ఉదయం 10 గంటలకు ఏసీ టికెట్, ఉదయం 11 గంటలకు నాన్ ఏసీ టికెట్ ప్రారంభం అవుతుంది. జనరల్ టికెట్ సమయవేళలు 24 గంటలు. రిజర్వేషన్ సమయం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు.

ప్రశ్న: ఏ టికెట్ ఎప్పుడు ఎలా రద్దు చేసుకోవాలి?

జవాబు: జనరల్ టికెట్ తీసుకున్న వారు ట్రైన్ సమయానికి 3 గంటల ముందు రద్దు చేసుకోవాలి. రద్దు కోసం ఒకరికి రూ.30లు డబ్బులు రద్దు చార్జీ ఉంటుంది. రిజర్వేషన్ టికెట్ రద్దు చేసుకోవాలంటే వేయిటింగ్ లిస్ట్ టికెట్ అరగంట ముందు రద్దు చేసుకోవాలి. టికెట్ కన్‌ఫాం అయిన వారు 4 గంటల ముందు టికెట్ రద్దు చేసుకోవాలి.

కాజీపేట జంక్షన్‌లో పోలీసుల తనిఖీలు

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో శుక్రవారం రాత్రి జీఆర్పీ, ఆర్‌పీఎఫ్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. కాజీపేట జీఆర్పీ సీఐ వెంకటేష్, ఆర్పీఎఫ్ సీఐ వీరన్న, జీఆర్పీ ఎస్సై దయాకర్ నేతృత్వంలో రైల్వేస్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫాంలను తనిఖీ చేశారు. ప్రయాణికులతో పాటు లగేజీలను తనిఖీ చేశారు. ప్రతీ శుక్రవారం జీర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు.

నిందితులను కాపాడేందుకు తప్పుడు నివేదిక

హసన్‌పర్తి: సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి వేముల రోహిత్ మృతికి కారకులైన వారిని కాపాడేందుకు అశోక్ రూపన్వాల్ కమిటీ తప్పుడు నివేదిక ఇచ్చిందని దళిత బహుజన ఫ్రంట్ ఆరోపించింది. ఈ మేరకు ఫ్రంట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సెంట్రల్‌యూనివర్సిటీలో జరుగుతున్న పోరాటాన్ని మరింత రెచ్చగొట్టడానికి కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. రోహిత్ రాసిన సూసైడ్‌నోట్‌ను పరిగణలోకి తీసుకోకపోవడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు రాజేందర్, బూర్ర సంపూర్ణ, మేకల అనిత, స్వామి, కిరణ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య ఉద్యోగుల నిరసన ర్యాలీ



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న ఎమ్మెస్ ఉద్యోగులు

హన్మకొండ అర్బన్: మండల సమాఖ్యలో పనిచేస్తున్న ఉద్యోగులు సెర్ప్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. శుక్రవారం బాలసముంద్రంలోని ఏకశిలాపార్క్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు నాగరాజు, కునుకుల వీరస్వామి, శ్రీకాంత్, సుధీర్, సంధ్యారాణి, శిల్ప, సబిత, శ్రీలత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మమ్మేలు నాయకా.. వినాయకా..

ఆది దేవుడవు నీవే.. విఘ్నాలను తొలగించేవాడవు నీవే.. ప్రతి ఏటా కొట్లాది ప్రజలు వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి నిత్యం తమను కాపాడాలని కోరుకుంటారు. ఈ సందర్భంగా వినాయక చతుర్థి దగ్గర పడుతుండడంతో వినాయక విగ్రహాలకు రంగులద్దుతున్న తయారీదారులు. - కరీమాబాద్



‘పాపన్న’ ఆశయాలు కొనసాగించాలి



భీమారం: నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



హన్మకొండ చౌరస్తా: నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నేతలు

- కార్పొరేటర్ సునీల్‌కుమార్
- ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

భీమారం: సర్దార్ పాపన్న ఆశయాలను కొనసాగించాలని కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ అన్నారు. పాపన్న జయంతిని శుక్రవారం తెలంగాణ గౌడ సంఘం గోపాలపురం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, తెలంగాణ గౌడ యువజన సంఘం గౌడ ఉపాధ్యక్షుడు మహేందర్, పులి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి: 58వ డివిజన్ వంగపహాడ్‌లో సర్దార్ పాపన్న జయంతిని గౌడ సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేర్గు రాజేష్‌గౌడ్, జూలూరి సాంబయ్య, కుమారస్వామి, మహేష్, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో గౌడ సంఘం నాయకులు గంగాధర్, గణేష్, కుమారస్వామి, సారంగపాణి పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా: బహుజన ఉద్యమకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) ఆధ్వర్యంలో హన్మకొండలోని టీఎన్జీఓఎస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీసీ ప్రజా సంఘాల నాయకులు హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి జనగాం శ్రీనివాస్, బార్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తీగల జీవన్, బీసీ సంఘం నేతలు బూర విద్యాసాగర్, కోల జనార్దన్, తాళ్ళపెల్లి రామస్వామి, బుట్టి శ్యాం, సరస్వతి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ముందంజ

ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

కాజీపేట: రాజకీయ జన్మనిచ్చిన ప్రజల అభిష్టానికి అనుగుణంగా పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ పెద్దల సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టి ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట 51వ డివిజన్ క్యాంపులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణపు పనులను కార్పొరేటర్ మిడిదోడ్డి స్వప్నతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీమాంధ్ర పాలనలో వెనుకబడిన ఈ ప్రాంతానికి తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి, సీఐ రమేష్‌కుమార్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎలకంటి రాములు, కటకం సంపత్, బొౌ్ర ఐలయ్య, వెంకటస్వామి, రాజారపు రాజు, గోపి, రమేష్, వెంకటలక్ష్మి, రమ పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దు

ఎక్సైజ్ సీఐ రామకృష్ణ

విద్యారణ్యపురి: విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దని, కష్టపడి బాగా చదువుకొని ఉన్నత స్థితిలోకి రావాలని ఎక్సైజ్ శాఖ హన్మకొండ సీఐ రామకృష్ణ కోరారు. శుక్రవారం హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో చదవుపై దృష్టిసారించాలని విద్యార్థులకు సూచించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకుడు మల్లయ్య, హన్మకొండ పోలీస్ స్టేషన్ సీఐ సంపత్ రావు, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సీఐ నీరజ, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నోట్ పుస్తకాల పంపిణీ

మడికొండ: కాజీపేట మండలంలోని భట్టుపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొందుగుల వేణు సహకారంతో పేద విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రుల పేరును, ఊరి పేరును నిలబెట్టాలని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొందుగుల వేణు ఈ కార్యక్రమంలో మారబోయిన రాజు, వస్కుల శ్రీనివాస్, బొందుగుల ప్రభాకర్, రాజారపు సురేష్, కాయిత శ్రవణ్, నాగపురి శ్రీకాంత్, ఉపాధ్యాయులు వీరన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి

భీమారం: 46వ డివిజన్ గోపాలపురంలోని పలు ప్రాంతాల్లో సమస్యలు పేరుకుపోయాయని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని నవయుగ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవయుగ కాలనీ, దేవరాజ్‌కాలనీలో సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని, అధికార యంత్రాంగం ఎలాంటి చర్యల తీసుకోవడం శ్రీహరి యాదవ్ లేదన్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి చీకటి వినిత్, డివిజన్ అధ్యక్షుడు వర్మ, దినేష్, అభినాష్, దినకర్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ సంస్థ చైర్మన్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ సంస్థ చైర్మన్ కె.వాసుదేవరెడ్డిని దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్.దినేష్‌కుమార్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, డాక్టర్ చిర్రరాజు తదితరులు పాల్గొన్నారు.

విలియం కేరీ హైస్కూల్‌లో ఉచిత వైద్యశిబిరం

హన్మకొండ చౌరస్తా: మిషనరీల వ్యవస్థాపకుడు డాక్టర్ విలియం కేరీ జయంతి సందర్భంగా గురువారం హన్మకొండ లష్కర్‌బజార్‌లోని విలియం కేరీ బాప్టిస్టు హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాకాజీ కాలనీలోని పార్థ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ వి.సాయి మానస విద్యార్థుల దంతాలను పరీక్షించి సలహాలు, సూచలను చేశారు. సెంటినరీ బాప్టిస్టు చర్చి సెక్రటరీ ప్రొఫెసర్ టి క్రిష్టఫర్ రూబెన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి జె డానియల్, ప్రిన్సిపల్ టీఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
శనివారం |
ఆగస్టు | 19 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ TSPSC Forest Officers Material, Previous Papers & Practice Tests
→ Admission Details: Diploma in Radiological Physics at BARC
→ Download TSPSC: Deputy Surveyor in Survey 2017 Exam Hall Ticket

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx

Send your Feedback to..sakshieducation@gmail.com

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.





మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డెరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్

16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



ముస్తాబైన శ్వేతార్కాలయం



రేపు లాంఛనంగా చవితి వేడుక షురూ..

కాజీపేట: కాజీపేటలోని స్వయంభూ శ్రీశ్వేతార్క మూలగణపతి దేవాలయం వినాయక ఉత్సవాలకు ముస్తాబైంది. తోగుట్ట పీఠాధిపతి శ్రీమాధవానందస్వామి ఆశీస్సులతో ఆదివారం ఆలయ వ్యవస్థాపకులు ఐనవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో లాంఛనంగా వేడుకలను ప్రారంభించనున్నారు. ఆలయంలో 16 రోజుల పాటు నిరంతరంగా ఉత్సవాలను నిర్వహించేందుకు ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు. గణపతి దీక్షలు స్వీకరించిన భక్తులతో పండితులు విఘ్నరాజైన గణపతి హోమాన్ని ఆలయ ఆవరణలో నిర్వహించనున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్నపూర్ణదేవి అన్నదాన ప్రసాద కేంద్రంలో నిత్యన్నదానం చేయనున్నారు. ఈ నెల 25న వినాయక చవితిని పురస్కరించుకుని ఆలయ ఆవరణలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠంచి తొమ్మిది రాత్రులు పూజలు చేయనున్నారు. ప్రతిరోజు సాయంత్రం ఆలయ సమావేశ మందిరంలో పండితులచే సాహిత్య గోష్ఠి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. సెప్టెంబర్ 4న గణపతి దీక్షల మాల విరమణతో పాటు గణేషుడిని నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణశర్మ తెలిపారు.



పూజలు చేస్తున్న అర్చకులు

మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రపాలి

హన్మకొండ: మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రపాలి కాట అన్నారు. శుక్రవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని మత్స్యకారులకు జిల్లా మత్స్యశాఖ అధ్వర్యంలో ఉచిత చేప పిల్లల సరఫరాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వరంగల్ అర్బన్ జిల్లాలో 131.19 లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ధర్మాసాగర్ రిజర్వాయర్‌లో 12.52 లక్షలు, హసన్‌పర్తి చెరువులో 3.05 లక్షలు, కమలాపూర్ చెరువులో 3.03 లక్షల చేప పిల్లలు వేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు దగ్గరుండి చేప పిల్లలను లెక్కించుకోవాలన్నారు. ఎలాంటి అవతవకలకు అస్కారం ఇవ్వొద్దని అధికారులకు సూచించారు. జేసీ దయానంద్ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రంలో మత్స్యశాఖ అధికారులతో పాటు రెవిన్యూ సిబ్బందిని, గ్రామస్థాయి అధికారులు, ఎంపీడీఓలను భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఎంపీడీఓ నోడల్ అధికారిగా, గ్రామ కార్యదర్శిని గ్రామానికి నోడల్ అధికారిగా జిల్లా కలెక్టర్ నియమించారన్నారు. చేప పిల్లల పంపిణీకి జిల్లాలో 11 రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసినట్లు తెలిపారు. పెరిగిన చేప పిలలను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా మత్స్యకారులే అమ్ముకోవాలన్నారు. మార్కెటింగ్‌కు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసినట్లయితే ప్రభుత్వ పరంగా ప్రతి మండల కేంద్రంలో చేపల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి సతీష్, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు మల్లేశం, ఎఫ్‌డీఓ భాస్కర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అమ్రపాలి

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

కలెక్టర్ అమ్రపాలి



మాట్లాడుతున్న కలెక్టర్ అమ్రపాలి

కాజీపేట అర్బన్: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రాపాలి కాట అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ ఆవరణలో శుక్రవారం భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ విజ్ఞాన్‌సాగర్ సౌజన్యంతో రాష్ట్ర వ్యాప్త గిరిజన సంక్షే మ వసతి గృహల్లో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులకు సైన్స్, టెక్నాలాజీపై ఆరు రోజుల అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమన్నారు. రాష్ట్ర పర్యావరణ, అడవులు, శాస్త్ర సాంకేతిక విభాగం సహకార్యదర్శి జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఆరు రోజుల సదస్సులో నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలోని తోటి విద్యార్థులతో పంచుకోవాలని అన్నారు. విజ్ఞాన్ ప్రసార్ ట్రేనింగ్ విభాగాధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి.ఎన్ వెంకటేశ్వరన్ విద్యార్థులకు అంతరిక్షంలో రాకెట్ ప్రయోగాలు, పరిశోధనలను వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్ ప్రసార్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఇర్ఫాన్‌బేగం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చందన, కార్పొరేటర్ మాధవిరెడ్డి, సైన్స్ సెంటర్ పీఓ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ శ్యాంసుందర్‌రెడ్డి, రాంగోపాల్, సురేష్‌బాబు, మాధవి, వెంకటేశ్వర్లు, అశోక్‌కుమార్, రాజయ్య, ఉపాధ్యాయులు కరుణాకర్, కిషన్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్త గిరిజన సంక్షేమ వసతి గృహల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నీ తామై...

40 మంది అనాథలకు చెవులు కుట్టించిన అధికారులు

హన్మకొండ అర్బన్ : స్త్రీ, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హన్మకొండ ఎక్సైజ్ కాలనీలోని బాలసదన్‌లో శుక్రవారం సుమారు 40 మంది చిన్నారులకు 'కర్ణ వేదన' నిర్వహించి చెవులు ముక్కలు కుట్టించారు. హోం సూపరింటెండెంట్ సుమితాదేవి నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, ఐసీడీఎస్ రీజనల్ ఆర్గనైజర్ కమరున్నీసా, ఐసీడీఎస్ పీడీ శైజల కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారులపై వ్యక్తిగత శ్రద్ధతో కార్యక్రమం నిర్వహించిన సూపరింటెండెంట్ సుమితాదేవిని అతిథులు అభినందించారు.

దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

- శానిటరీ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- గ్రేటర్ కమిషనర్ శ్రుతిఓజా

వరంగల్ అర్బన్: నగరంలో దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని గ్రేటర్ కమిషనర్ శ్రుతి ఓజా అధికారులను ఆదేశించారు. హన్మకొండలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం అర్బన్ మలేరియా విభాగం అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా విభాగం పనితీరుపై రోజువారీ షెడ్యూల్ తయారు చేయాలన్నారు. దోమల నివారణకు పక్షం రోజులకోసారి ప్రతి డివిజన్‌లో ఫాగింగ్ చేపట్టాలని, అందుకోసం అదనంగా రెండు పెద్ద ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఫాగింగ్, స్ప్రే, స్పెషల్ డ్రైవ్ చేస్తున్న సమయంలో స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఫాగింగ్ పర్యవేక్షణ బాధ్యతలను ఏరియా శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించాలన్నారు. వాహనాల పార్కింగ్, మరమ్మతు, వాషింగ్ షెడ్ల నిర్మాణాలకు రెండెకరాల స్థలాన్ని సేకరించాలన్నారు. పందుల పెంపకందారుల కోసం స్థలాల కేటాయింపు కోసం గ్రేటర్ పరిధిలోని తహసీల్దార్లకు లేఖ రాయాలన్నారు. స్థలాలు కేటాయించిన నాలుగు రోజుల్లోగా పందులను నగరం నుంచి తరలించే విధంగా చర్యలు ఉండాలన్నారు. వరంగల్ ప్రాంతంలో ఆరు చోట్ల భూగర్భ డస్ట్‌బిన్ల ఏర్పాటు ప్రతిపాదనలపై విమర్శలు వస్తున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకుని తొలిదఫాగా వరంగల్ రైల్వే, ఆర్టీసీ బస్‌స్టేషన్ల సమీపంలో, అండర్ బ్రిడ్జి, ఎంజీఎం సెంటర్‌లో, హన్మకొండ చౌరస్తాలో, అదాలత్ సెంటర్, కాజీపేట రైల్వే స్టేషన్‌కు సమీపంలో భూగర్భ డ్రెయినేజీలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఎంహెచ్‌ఓ రాజారెడ్డి, ఇన్‌చార్జ్ ఈఈ లక్ష్మారెడ్డి, సాంకేతిక నిపుణుడు సురేష్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రుతిఓజా

GREATER WARANGAL

సాక్షి గ్రేటర్ వరంగల్ I

శనివారం 19-8-2017 www.sakshi.com



గ్రేటర్ సిబ్బంది గైర్హాజరుకు చెక్

- ఆధార్‌తో వేలిముద్రల అనుసంధానం
- సెప్టెంబర్ 1 నుంచి అమలు చేసేందుకు అధికారుల నిర్ణయం
- ఇప్పటికే 89 బయోమెట్రిక్ పరికరాల కొనుగోలు

బయోమెట్రిక్

వేళాపాలా లేకుండా విధులకు అలా వచ్చి.. ఇలా వెళ్తున్న సిబ్బంది, పలువురు అధికారుల ఇష్టారాజ్యానికి చెక్ పెట్టేందుకు గ్రేటర్ పాలకులు, ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు. బయోమెట్రిక్‌లోని లోటుపాట్లను అవకాశంగా మలుచుకుని చెప్ప పెట్టకుండా ఉడాయిస్తున్న వారికి కళ్లెం వేయనున్నారు. ఈ మేరకు ఆధార్ కార్డు అనుసంధానంతో కూడిన బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

వరంగల్ అర్బన్:

గ్రేటర్ వరంగల్‌లోని ప్రజారోగ్యం, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, అర్బన్ మలేరియా, జనరల్ విభాగాల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులు, సిబ్బంది మొత్తం 2,984 మంది ఉన్నారు. అలాగే బల్దియా పర్మనెంట్ అధికారులు, ఉద్యోగులు 850 మంది వరకు ఉన్నారు. అయితే విధులకు ఆలస్యంగా హాజరుకావడంతోపాటు పనివేళల కంటే ముందే ఇంటికి వెళ్లిపోతున్న కార్మికులు, సిబ్బంది ఆటలకు చెక్ పెట్టేందుకు 2013లో అప్పటి కమిషనర్ వివేక్‌యాదవ్ బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మేరకు మిషన్ హాజరును ఆన్‌లైన్‌కు అనుసంధానం చేయించారు. బయోమెట్రిక్ మిషన్‌పై వేలిముద్ర వేసినా అధికారులు, ఉద్యోగుల వివరాలు ఎప్పటికప్పుడు 'ఆన్‌లైన్'లో నమోదవుతాయి. ఇలా ఏ రోజు కారోజు అటెండెన్స్ నమోదవుతోంది. ప్రతి నెల 31న'ఆన్‌లైన్ ద్వారా వేతనాలు తయారు చేసే విధంగా సంబంధిత విభాగాల అధికారులకు, సిబ్బంది జీతాలు తీసుకునేందుకు ఈ విధానం దోహదపడింది. అయితే ఈ విధానాన్ని ఒకరిద్దరూ కంప్యూటర్ ఆపరేటర్లు, కొందరు జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారు.

దిద్దుబాట్లు..

గ్రేటర్‌లో ప్రస్తుతం 70 బయోమెట్రిక్ మిషన్లు ఉన్నాయి. వీటి ద్వారా కొందరు నిత్యం ఒకరికి బదులు మరొకరు వేలిముద్రలు వేస్తూ విధులకు డుమ్మా కొడుతున్నారు. అలాగే ఔట్ సోర్సింగ్ కార్మికులను ఇష్టారాజ్యంగా తొలగించడం, కొత్త వారిని విధుల్లోకి తీసుకో వడం బయోమెట్రిక్‌లో వేలిముద్రలు మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. అక్రమార్జనకు ఆశపడి కొందరు కార్మికులను విధుల నుంచి తొలగించి, రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు పుచ్చుకుని బయోమెట్రిక్‌లో దిద్దుబాట్లు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ బాగోతం గ్రేటర్ మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ శృతి ఓజా దృష్టికి చేరింది. దీంతో ఆధార్ అనుసంధానంతో కూడిన బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని వారు నిర్ణయించారు.

రెగ్యులర్ ఉద్యోగులకు మినహాయింపా..

గ్రేటర్‌లోని ప్రజా కార్యకలపాలన్నీ ఈ–ఆఫీస్ ద్వారా కొనసాగిస్తున్న అధికార యంత్రాంగం రోజువారీ బయోమెట్రిక్ హాజరు విధానంలో వింత వైఖరిని అవలంబిస్తోంది. కేవలం ఔట్ సోర్సింగ్ కార్మికులకే బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తున్నారు. కానీ.. బల్దియాలోని ఉద్యోగులు, అధి కారులు విషయంలో ఇంకా కాలం చెల్లినా కాగితపు హాజరు పుస్తకాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో ప్రధాన కార్యాలయంతో పాటు, కాజీపే ట, కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయాల్లో పనితీరు అస్తవ్యస్తంగా మారింది. సమయపాలన పాటించాలనే నిబంధన అమలుకు నోచు కోవడం లేదు. దీంతో ప్రధాన కార్యాలయంలో పనిచేసే సిబ్బంది తీరు ఇష్టారాజ్యంగా మారింది. వారు తమకు నచ్చిన విధంగా విధులకు హాజర వుతున్నారు. అడిగే వారు కరువవడంతో సిబ్బంది, కొందరు అధికారుల్లో అలసత్వం ఏర్పడింది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వస్తున్న పౌరులకు కొంత మంది ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సెప్టెంబర్ ఒకటి నుంచి అమల్లోకి..

ఆధార్ అనుసంధానంతో కూడిన బయోమెట్రిక్ హాజరును సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి తేనున్నారు. ఈ ప్రక్రియలో 2,984 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు, సిబ్బంది ఆధార్ నంబర్లను సేకరించారు. తొలిదఫాగా 89 మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. తర్వాత మరో 60 మిషన్లను కొనుగోలు చేయనున్నారు. కొత్తగా రానున్న బయోమెట్రిక్ మిషన్లలో అసలు ఎవరెవరు పనిచేస్తున్నారనే విషయం స్పష్టంగా తేలనుంది. ప్రతిరోజు బయోమెట్రిక్‌లో వేలిముద్ర ద్వారా హాజరు వేయాల్సి ఉంటుంది. ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నందున ఆ వ్యక్తే హాజరవుతాన్నాడా..? లేదా అతడి పేరుతో మరొకరు వేలిముద్ర వేస్తున్నారా..? అనేది స్పష్టంగా తెలిసిపోతుంది. దీంతో కొత్తగా క్షేత్రస్థాయిలో ఎవరిని నియమించుకున్నా అధికారుల గుర్తించే అవకాశం ఉంటుంది. తద్వారా అక్రమ నియామకాలకు చెక్ పెట్టవచ్చని అధికారులు వెల్లడిస్తున్నారు.

ఎర్ర మందారాలు



ఎరుపు రంగు దుస్తులు, బెలూన్లతో చిన్నారులు

ఖిలా వరంగల్: వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని లర్నర్స్‌ల్యాండ్ హైస్కూల్‌లో శుక్రవారం రెడ్ కలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మంది ప్రీప్రైమరీ విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులు ధరించి సందడి చేశారు. అనంతరం లర్నర్స్ ల్యాండ్ విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ ఎరుపు రంగు నూతనత్వానికి, చైతన్యానికి, మార్పునకు సంకేతమన్నారు. హెచ్‌ఎం ఝూన్సీ, ఇన్‌చార్జి హెచ్‌ఎం వరలక్ష్మీ, ఉపాధ్యాయులు సమీర, సలీమ్, లక్ష్మీ, కరాటే కోచ్ మహబూబ్‌అలీబాబా, రంగాచార్య, తిరుమల్‌రావు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా అమ్మాయి.. కాజీపేట అబ్బాయి

- వివాహంతో ఒక్కటైన ప్రేమజంట



రిసెప్షన్ వేడుకలో కిరణ్, రెబికాలతో స్నేహితులు

కాజీపేట రూరల్: దర్గా కాజీపేటకు చెందిన అబ్బాయి, ఆస్ట్రేలియాకు చెందిన అమ్మాయి పరస్పరం ప్రేమించుకుని కుటుంబసభ్యులను ఒప్పించి శుక్రవారం వివాహం చేసుకున్నారు. బంధువులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్గాకు చెందిన మరియన్న, ఆరోగ్యమ్మ దంపతుల కుమారుడు ఎనిమిదేళ్ల క్రితం ఆస్ట్రేలియాకు వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడ రెబికా యువతితో కిరణ్‌కు పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లకు వారి పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరువురు కుటుంబాల అంగీకారం మేరకు కాజీపేట ఫాతిమా నగర్ కెథెడ్రల్ చర్చిలో శుక్రవారం కిరణ్, రెబికాల వివాహం జరిగింది. రాత్రి వడ్డేపెల్లి 100 ఫీట్ల రోడ్డులోని పీజీఆర్ గార్డెన్‌లో రిసెప్షన్ కనుల పండువగా నిర్వహించారు. ఆస్ట్రేలియా నుంచి స్నేహితులు తరలివచ్చి వీరిని ఆశీర్వదించారు.

కట్టిపడేసే కళాత్మక చిత్రాలు..

జాతీయస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో శరత్‌బాబు ప్రతిభ







శరత్‌బాబు తీసిన ఫొటోలు

కరీమాబాద్: వరంగల్ రంగశాయిపేటలోని శరత్ ఫొటో స్టుడియో యజమాని వనం శరత్‌బాబుకు రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో సత్తా చాటారు. పండుగల విశిష్టతపై తీసిన ఫొటోలకు గానూ ఆయనకు ప్రథమ బహుమతిని ప్రకటించారు. హైదరాబాద్ సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో తెలంగాణ పండుగలు అనే అంశంపై తీసిన ఫొటోలకు రాష్ట్ర ప్రథమ బహుమతితో పాటు రూ.15 వేల నగదు పురస్కారం వరించిందని శరత్‌బాబు పేర్కొన్నారు. ఈ బహుమతిని శనివారం హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతాలకు చెందిన పలువురు శరత్‌బాబును అభినందించారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతాలు

- శ్రావణమాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు
- ఆలయాల్లో భక్తుల సందడి



వేయిస్తంభాల దేవా

హన్మకొండ కల్చరల్:

శ్రావణమాసోత్సవాల్లో భాగంగా చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చారిత్రక రుద్రేశ్వరస్వామి వారి వేయిస్తంభాల దేవాలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మీవ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మూలగణపతికి అభిషేకాలు, రుద్రేశ్వరస్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో 120 మంది మహిళలు పాల్గొన్నారు. ఆలయప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు మణికంఠ శర్మ, సందీప్‌శర్మ, ప్రణవ్.. ప్రత్యేక వేదికపై వరలక్ష్మీ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అమ్మవారికి గణపతిపూజ, కలశ స్థాపన శోడషోపచార పూజలు, ధ్యానం, ఆవాహనం, రత్నసింహాసనం, కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణమాసంలో చివరి శుక్ర... డంతో భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుం... యాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.

వెంకటేశ్వరాలయంలో ఆరుద్ర ఏకాదశి

హన్మకొండ కల్చరల్: హన్మకొండ ఎక్సైజ్... వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ... వాల్లో భాగంగా శుక్రవారం ఆరుద్ర ఏకాదశి... నిర్వహించారు. సముద్రాల పురుషోత్తమా...

కనకదుర్గామాత దేవాలయంలో..

ఖిలా వరంగల్: శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని వరంగల్ 9వ డివిజన్ దయానందకాలనీలోని కనకదుర్గ మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు గంప శ్రవణ్‌కుమర్, ఆలయ కమిటీ చైర్మన్ మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో అనఘా వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గ అమ్మవారికి పెరుగుతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.



అమ్మవారికి అనఘావ్రతం చేస్తున్న భక్తులు

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గాదేవి అమ్మవారు

శివనగర్‌లో

ఖిలా వరంగల్: శివన... లోని సీతారామచంద్ర... స్వామి ఆలయంలో ... మహిళలు భక్తిశ్రద్ధల... వరలక్ష్మీ వ్రతాన్ని ఘ... గా జరుపుకున్నారు. ఆలయ ప్రధాన అర్చ... లు శ్రీనివాసచార్యుల... శివరామకృష్ణ, వెంకట... రాచార్యులు ఆధ్వర్య... శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం చేయించారు. కార్యక్రమంలో ఆలయ... కమిటీ బాధ్యులు, కా... వడ్నాల మల్లయ్య, చి... బత్తుల నవీన్, కుడికా...

అలరించిన 'కలియుగ వైకుంఠం'



జ్యోతిప్రజ్వలన చేస్తున్న నమిలికొండ బాలకిషన్‌రావు



నాటకంలోని ఓ సన్నివేశం..

హన్మకొండ కల్చరల్: వరంగల్ జెమినీ టాకీస్ సమీపంలోని పోతన విజ్ఞానపీఠంలో శుక్రవారం కలియుగ వైకుంఠం (పద్మావతి శ్రీనివాసుల కల్యాణం) నాటక ప్రదర్శన ఆద్యంతం అలరించింది. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో శ్రీసాయి సంతోషి నాట్యమండలి (సురభి), పోతన విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ నాటక ప్రదర్శనను ప్రముఖ సాహితీ వేత్త, పోతన విజ్ఞాన పీఠం కార్యదర్శి నమిలికొండ బాలకిషన్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకిషన్‌రావు మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు ప్రత్యేక కృషితో పోతన విజ్ఞాన పీఠం ప్రారంభమైందని ఆనాటి నుంచి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పోతన పీఠం ఆడిటోరియం అభివృద్ధి కోసం రూ.2లక్షలు కేటాయించిందని తెలిపారు.

-అలరించిన నాటక ప్రదర్శన

సురభి వనారస పూర్ణచంద్రశేఖర్ (హైదరాబాద్) దర్శకత్వంలో కలియుగ వైకుంఠం నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. చక్కని ఆహార్యం, రంగాలంకరణ, విద్యుత్ వెలుగులతో పాటు కళాకారుల పద్యగద్య వాచికాభినయం ఆకట్టుకుంది. ఇందులో శ్రీమహావిష్ణువుగా శ్రీనివాసుడిగా దేవరాజు రవీందర్‌రావు, నారదుడిగా... ర్తి రాజేంద్రప్రసా... భృగువుగా మాడి... రమేష్, శంకరుడి... కాశీపతిగా వనార... కార్తీక్, బ్రహ్మగా ... దాశరథి, కుబేరుడి... బాలాజీ, ఆకాశరా... పి.రాజేందర్, ప... గా, వరాహస్వామి... చెరుకు పాపయ్య,... శామాతగా కాశీరా... నాగమణి, పద్మావతి... రేకందర్ రమాలక్ష్మీ, లక్ష్మీదేవిగా రజినీశ్రీకళ, మాలతి పార్వతీదేవి... వనారస హారిక, మాధురిగా బేబీ... సోది వెంకమ్మగా వనపర్తి లలిత, ... దేవిగా వనారస కృష్ణవేణి నటించ... అలాగే, గొల్లవాడిగా రేకెందర్ వెం... సింహ నటించారు. జెఎన్.శర్మ, స... సంతోష్‌కుమార్ పర్యవేక్షించారు. ... సంగీతం సురభి కొండల్‌రావు, లై... సహకారం వనారస ఉపేంద్ర, త...



...లయంలో వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

...రం కావ ...డా దేవాల

...పూజలు

...లనీలోని ...మాసోత్స ... పూజలు ...చార్యులు

ఆధ్వర్యంలో అర్చకులు అనంతశేషరాజన్, అఖిల్, నిఖిల్.. ఉదయం 8గంటలకు వెంకటేశ్వర స్వామి, మహాలక్ష్మీ అమ్మవారికి, భగవద్రామానుజుల వారికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కె.వెంకటనర్సయ్య, కార్యదర్శి తిరుక్కోవళూరు మురళీధర్‌స్వామి, కోశాధికారి వెంకటరమణారెడ్డి, సభ్యులు ఎక్సైజ్ కాలనీ, కేఎల్ఎన్.రెడ్డి కాలనీలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

...లోని రామాలయంలో..

...గర్ ...ర ...తో ...నం ...కు ..., ...శ్వ ...లో



వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

...రు ...ర్పొరేటర్ శామంతుల ఉషశ్రీపద్మ, టీఆర్ఎస్ నేత శ్రీనివాస్, ...ంతం యాదగిరి, కొండి రాజమౌళి, శ్రీరాం రాజేష్, మహేష్‌గౌడ్, ...ల సుధాకర్, దశరథం, శ్రీమన్నారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై చండీహోమం



మడికొండ: శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని మెట్టుగుట్టపై మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, అయినవోలు మల్లికార్జునశాస్త్రి, పరాశరం రామాచార్యులు, పారుపల్లి నారాయణశర్మ, విష్ణువర్ధనాచారి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భువనగిరి శ్రీనివాస్, శ్రీలత దంపతులు కుటుంబ సభ్యుల సహకారంతో శాస్త్రోక్తంగా చండీహోమం చేశారు. రామాలయంలో ఏకాదశి సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు చైతన్యపురిలో వెంకటేశ్వర కల్యాణం

కాజీపేట: చైతన్యపురిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో శనివారం రాత్రి స్వామివారి కల్యాణమహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పంజాల అశోక్‌కుమార్ తెలిపారు. ఆలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి కెప్టెన్ నరేందర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఆలయ పూజారి రఘు రామాచార్యులు ఆధ్వర్యంలో వేడుకలు జరుపనున్నట్లు చెప్పారు. ఈ వివాహ వేడుకలను కనుల పండువగా నిర్వహించడానికి వేదపండితులు శ్రీమాన నల్లాన్ చక్రవర్తుల రఘునాథచార్యులు, శ్రీనివాసాచార్యులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

- ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి



మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న గౌరు తిరుపతిరెడ్డి

భీమారం/నయీంనగర్: ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేయూసీ రోడ్డులోని ఏకశిల జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు మట్టి విగ్రహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ హానికర రసాయనలతో చేసిన విగ్రహాలతో ప్రజలకు చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదముందని, చెరువులు, కుంటల్లో జలచరాలు చనిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జితేందర్‌రెడ్డి, స్వప్నారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సిబ్బంది రాజిరెడ్డి, శేషు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి

- ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్



మట్టి వినాయక విగ్రహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

రామన్నపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండపాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను నెలకొల్పాలని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భద్రకాళి మాడ్రట్ ట్రాయ్ గణపతి విగ్రహాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రాచర్ల జగన్, కార్తీక్, శ్రీకర్, సూపర్‌బజార్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ, మాల కుమ్మరి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆర్మీ ఎంపికల కోసం పరీక్షలు



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

రామన్నపేట: వరంగల్ ములుగు రోడ్డులోని ఎల్బీ కళాశాలలో 2017–18 సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఎన్‌సీసీ ఆర్మీలో ఎంపికల కోసం శుక్రవారం దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. 10వ తెలంగాణ బెటాలియన్ మేజర్ యశ్వంత్ సింగారె, హవల్దార్ మేజర్ వీరాంజనేయులు, మేజర్ మంగేష్ పర్యవేక్షణలో రన్నింగ్, ఎత్తు, శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించి 400మంది మెరిట్ కేడెట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ సింగారే మాట్లాడుతూ ఎన్‌సీసీ ‘బీ’ సర్టిఫికెట్ పొందినవారు 21ఏళ్లలోపే ఎన్‌సీసీ, భారత ఆర్మ్‌డ్ ఫోర్స్, త్రివిధ దళాల్లో ఉద్యోగాలు పొందవచ్చుని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ సదానందం, సీనియర్ అండర్ ఆఫీసర్ నరేష్, వినయ్, పవన్‌కుమార్, అఖిల్, దినేషన్ పాల్గొన్నారు.

- కమనీయంగా పద్మావతి శ్రీనివాసుల కల్యాణం నాటక ప్రదర్శన
- సీనియర్ కళాకారులకు సన్మానం

...వనప ...ద్, ...శెట్టి ...గా, ...స ...వనారస ...డిగా ...జుగా ...శరుడి ...గా ...వకు ...జు ...గా ...గా ...శాలినీ, ...ధరిణీ ...రు. ...కటనర ...రభి ...టింగ్ ...బలా

సహకారం వనారస నాగేశ్వరస్వరూప్ (హైదరాబాద్), మేకప్ ఆహార్యం శ్రీనివాస్ (కర్నూలు) అందించారు. ఈ సందర్భంగా ఆడిటోరియం ముందు భాగంలో గుడి సెట్టింగ్ వేసి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఆకర్షనీయంగా ఏర్పాటు చేశారు. ప్రేక్షకులు శ్రీవారిని దర్శించుకోగా వారికి లడ్డూ ప్రసాదాలు అందించారు.

కళాకారులకు సన్మానం..

పద్యనాటక రంగానికి చెందిన సీనియర్ కళాకారులు జి.మల్లేశ్వర్‌రావు (భీమవరం), కోనేటి సుబ్బరాజు (తిరుపతి), మగ్గీ గజేందర్(తిరుపతి), లంకా లక్ష్మీనారాయణ (హైదరాబాద్), బొప్పన నరసింహారావు (హైదరాబాద్), ఎస్‌వీపీ.చంద్రశేఖర్, కాశీరాజు నాగమణి (నర్సంపేట), జె.ఎన్.శర్మను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. పోతన విజ్ఞానపీఠం సంయుక్త కార్యదర్శి మారెడోజు సదానందాచారి, వేమూరి శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

- ఎంపీ దయాకర్ ఎమ్మెల్యే రమేష్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రమేష్

ఐనవోలు: ఆర్యవైశ్యులకు టీఆర్ఎస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. శుక్రవారం ఐనవోలులో జరిగిన మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి ఎంపీ దయాకర్, ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడారు. ఆర్య వైశ్యులు ఐక్యంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో కీలకంగా ఉండేది ఆర్యవైశ్యులేనని అన్నారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్ మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆర్యవైశ్యులకు సీఎం కేసీఆర్ నామినేటెడ్ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఐనవోలు ఆలయం వద్ద ఆర్యవైశ్య సత్రం ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని, మండల కేంద్రంలో ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరగా ఎంపీ, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి నిధుల మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల అధ్యక్షుడు శ్రీరాం పాండురంగం, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆర్యవైశ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం నేత దుబ్బా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, గార్లపాటి శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది తాటికొండ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ చరిత్రపై పరిశోధించిన హరిశివకుమార్

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్


సంస్మరణ సభలోమాట్లాడుతున్న అంపశయ్య నవీన్

కేయూ క్యాంపస్: ప్రొఫెసర్ హరిశివకుమార్ కాకతీయ చరిత్రపై పరిశోధనలు చేశారని పుస్తకాలు రాశారని తాను ఆయనతో కలిసి పనిచేశానని తన అనుబంధాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ గుర్తు చేసుకున్నారు. శుక్రవారం కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్, చరిత్రకారుడు, సాహితివేత్త ప్రొఫెసర్ హరిశివకుమార్ సంస్మరణ సభ క్యాంపస్‌లో తెలుగు విభాగంలో జరిగింది. ముందుగా హరిశివకుమార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ హరిసనత్‌కుమార్ మాట్లాడుతూ ఆయన తనకు మార్గదర్శకుడన్నారు. శ్రీకృష్ణకుమార్ మాట్లాడుతూ ఆయన చాల మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వేలూరు శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఆయన రచనలు చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ బి.సంజీవరెడ్డి, డాక్టర్ టి.సుజాతకుమారి, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య సేవలు

ఎంజీఎంలో శనివారం ఓపీ వివరాలు

మెడిసిన్	: జి.చంద్రశేఖర్, సురేశ్‌కుమార్, ఇంద్ర
సర్జికల్	: బి.గోపాల్‌రావు, కె.సూర్యనారాయణ, టి.శ్రీనివాస్
ఆర్థో	: లక్ష్మినారాయణ, విశ్వనాథ్‌నాయక్, లకావత్ వెంకట్
పిల్లల విభాగం	: ఎ.రమేష్, వాసుదేవ్
ఈఎన్‌టీ	: హన్మంతరావు, సత్యనారాయణ, మధుసూధన్‌రెడ్డి, విజయ్‌కుమార్
డెంటల్	: మల్లేశ్వర్, సుజిత్, వనిత
సెకియాట్రిస్ట్	: డాక్టర్ గౌతమ్
డెర్మటాలజీ	: భాగ్యరేఖ, వసంతకుమారి
ఎండోక్రైనాలజీ	: శ్రీధర్

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారు.

– ఎంజీఎం

సర్వాయి పాపన్న.. నేటి తరానికి స్ఫూర్తి

కాజీపేట రూరల్ :

సర్దార్ సర్వాయి పాపన్నను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి రవికృష్ణ, జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. కాజీపేట ఫాతిమానగర్ వైష్ణవి గ్రాండ్ హోటల్‌లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పాపన్న చిత్ర పటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవికృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ 360ఏళ్ల క్రితం సాధారణ గౌడ కులవృత్తి చేసుకుంటున్న పాపన్నగౌడ్.. బడుగుబలహీన వర్గాలను ఏకం చేసి 12వేల మంది సైన్యాన్ని తయారు చేసి రాజ్యాన్ని స్థాపించాడని తెలిపారు. 52 శాతం జనాభా కలిగిన బీసీలు ఏకమై రాబోయే కాలంలో రాజ్యాధికారం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బోనగాని యాదగిరి, అనిల్, అశోక్, రవి, గోవర్ధన్, కొమురయ్య, కె.సమ్మయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.


పాపన్న చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న నాయకులు

ఎస్‌డీఎల్‌సీఈలో..

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈలో సర్దార్ సర్వాయి పాపన్న ఫౌండేషన్ దధ్వర్యంలో శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరిగౌడ్, గౌరవ అధ్యక్షుడు బైరీ రవికృష్ణగౌడ్, ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజుగౌడ్, వడ్లకొండ వేణుగోపాల్, రాజేందర్‌గౌడ్, భద్రయ్యగౌడ్, రవిగౌడ్, చీకటి శ్రీనివాస్, శరత్‌గౌడ్, సాయికృష్ణ, రంజిత్‌గౌడ్, రఘు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (కిలో.. రూ.ల్లో..)

కూరగాయలు	గరిష్టం	కనిష్టం	కూరగాయలు	గరిష్టం	కనిష్టం
టమాట	42	40	వంకాయ/చెమ్కీ	40	38
పచ్చిమిర్చి	22	20	బిన్నీస్	42	40
దేశిచిక్కుడు	49	47	క్యారెట్(హై.బాద్)	62	60
గోరుచిక్కుడు	30	28	బీట్‌రూట్	32	30
క్యాబేజీ	22	20	ఆలుగడ్డ	18	16
కంద	32	30	చామగడ్డ	34	32
బెండకాయ	22	20	బీరకాయ	32	30
కాకరకాయ	24	22	దోసకాయ	18	16
కాలీఫ్లవర్	38	36	దొండకాయ	30	28

బల్దియా టోల్ ఫ్రీ నంబర్ 18004251980

వరంగల్ అర్బన్ : బల్దియా పరిధిలోకి వచ్చే ఏ సమస్య అయినా టోల్ ఫ్రీ నంబర్ 18004251980 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. సాధారణ పని దినాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు, రెండో శనివారం, ఆదివారాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్ పని చేస్తుంది.

ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలి


నివాళులర్పిస్తున్న నాయకులు

ఐనవోలు: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తీగల లక్ష్మణ్‌గౌడ్ కోరారు. సర్వాయి పాపన్న 367వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఐనవోలులో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంఘం మండలాధ్యక్షుడు తండా వెంకన్న ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోట నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, బొళ్లపెల్లి మహేశ్వర్, టీఆర్ఎస్ నేతలు మునిగాల సంపత్, మందపురి రాజబాబు, గండి రమేష్, సోమన్న, కుమారస్వామి, శ్రీనివాస్, రమేష్, పరమేష్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన, దళిత వర్గాలను ఏకం చేసిన పాపన్న


ఉత్సవాలను నిర్వహిస్తున్న నాయకులు

కాజీపేట: నిజాం పాలకుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బహుజన, దళిత వర్గాలను ఏకం చేసి ప్రత్యేక రాజ్యస్థాపన గావించిన పాపన్న కృషి మరువలేనిదని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బొనగాని యాదగిరి అన్నారు. శుక్రవారం సోమిడి నూతన కమ్యూనిటీ హాల్‌లో పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి రవికృష్ణతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యాదగిరి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్, ఆర్టీ కమిటీ సభ్యుడు కాటపురం రాజు, జనగాని శ్రీనివాస్, చిర్ర నర్సింగ్, జక్కుల రవీందర్, సుంచు కృష్ణ, గౌని సాంబయ్య, గుర్రం కోటేశ్వర్, పాలడుగుల శివకుమార్, కోలా వినోద, రాజేంద్రం, బస్వాయాదగిరి, కోటి, ఎం.భద్రయ్య, మోడెం సురేందర్, ఉడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెండితెర — తెలుగు / హిందీ / ఇంగ్లిష్



తెలుగు :

లై: వెంకట్రామ (వరంగల్–8702444344) 12.00, 3.00, 7.00, 10.00; లక్ష్మణ్ (వరంగల్ – 989415388) 12.00, 3.00, 6.45, 9.45;

జయజానకీ నాయక : రాధిక (వరంగల్– 0870 6664566) 11.45, 3.00, 7.00, 10.00; అశోక (హన్మ కొండ) 11.00, 2.00, 6.00, 9.00; 10.00;

ఆనందో బ్రహ్మ : జెమినీ మయూరి (వరంగల్– 9346218806), 12.00, 3.00, 7.00, 10.00,

ఫిదా : రామ్(వరంగల్ 9989415388), 11.45, 2.45, 6.45, 10.00; అమృత (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00, భవాని (కాజీపేట) 0870 2576134), 11.00, 2.00, 6.00, 9.00;

నేనే రాజు నేనే మంత్రి : దేవి (వరంగల్ – 0870 2420822), 12.00, 3.00, 7.00, 10.00;జెమిని(వరంగల్–346218806), 12.00, 3.00, 7.00, 10.00, ఏషియన్ విజయ (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00,

గౌతమ్‌నంద : శాంభవి (కాజీపేట –087025761 34),11.00, 2.00, 6.00, 9.00;

ఎలియన్ కొవెనెంట్ : శ్రీనటరాజ్ (వరంగల్ – 9959038699),12.00, 3.00, 7.00, 10.00;

రామకృష్ణ : రామకృష్ణ (వరంగల్) 12.00, 300, 6.30, 9.30;

మెడాక్స్ ఎస్–2 : జయజానకీ నాయక , ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ, అన్నబెల్లి

ఏషియన్ సినిమాస్ : జయజానకీ నాయక , ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ,

మొక్కలు నాటిన సీఐడీ పోలీసులు

వరంగల్ : హరితహారంలో పోలీసు సీఐడీ విభాగం మొక్కలు నాటడం అభినందనీయమని పోలీస్ హౌసింగ్ సొసైటీ కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం హన్మకొండలోని రెవెన్యూ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఐడీ డీఎస్పీలు కూర సురేందర్, పి.రవికుమార్, ఇన్‌స్పెక్టర్లు సంపత్, హతీరాం, మంగమ్మ, రమేష్, కిశోర్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న సీఐడీ పోలీసులు

సీపీఎస్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

విద్యారణ్యపురి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలనే ఉద్యోగ, ఉపాధ్యాయులు డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఎస్టీయూ 70 వసంతాల ఉత్సవాలు శుక్రవారం రాత్రి హన్మకొండలోని రాగన్నదర్వాజలోని ఆ ఉపాధ్యాయ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేస్తున్నదన్నారు. ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం 70 వసంతాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బి.బుజంగరావు, వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఏ.సదయ్య, జనరల్ సెక్రటరీ లక్ష్మీనర్సయ్య, వివిధ జిల్లాల ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు బి.రమేష్, మధుసూదన్, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, ఏకాంబరాచారి పాల్గొన్నారు. సభలో రిటైర్డ్ అయిన పలువురు ఎస్టీయూ ఉపాధ్యాయులను సన్మానించారు. వరంగల్ ఎంఈఓ సదానందం రిటైర్డ్ కాబోతున్నందున ఆయనను కూడా సన్మానించారు.


ఉత్తరాదిన కొండల మధ్య నుంచి వెళ్తున్న రైలు

ఫొటోగ్రఫీలో కొత్త పుంతలు

- రీల్ కెమెరా నుంచి డ్రోన్ వరకు
- స్మార్ట్‌ఫోన్లతో సెల్ఫీ ఫొటోగ్రాఫర్లు

హన్మకొండ చౌరస్తా : మదిలో మెదిలో వంద భావాలను ఒక్క క్లిక్‌తో తీసే ఫొటో వ్యక్తీకరిస్తుందనేది నానుడి. మధుర జ్ఞాపకాలు, చేదు అనుభవాలను ఒడిసిపట్టి భావితరాలకు అందించే తియ్యని చిత్రమే ఫొటో. ప్రతి ఒక్కరి జీవితంలో అలాంటి అనేకమైన జ్ఞాపకాలను అందించే ఫొటోలకు ఒకరోజు కేటాయించారు. అదే నేటి ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం.. సుమారు ఐదు దశాబ్దాల క్రితం ఫొటో దిగడం గొప్ప విషయం. అందుకు ప్రత్యేక కార్యచరణ. అందుకు తగ్గ అలంకరణ అబ్బో పెద్ద తతంగమే. మరీ ఇప్పుడు క్షణానికో ఫొటో.. నిమిషానికో తీరుగా యువత ఫొటో తీసుకుంటూ ఫొటోగ్రఫీని కొత్తపుంతలు తొక్కిస్తున్నారు.

ప్రపంచ మేటి ఫొటోగ్రాఫర్ హిచ్‌కాక్ ఫొటోల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఆ తర్వాత ఆ స్థాయిలో ఫొటోగ్రాఫర్లు అనేక మంది ఈ వృత్తిలో రాణించారు.. రాణిస్తూనే ఉన్నారు. అయితే ఇటీవల వచ్చిన స్మార్ట్‌ఫోన్లతో ఎవరికి వారే స్వయం ఫొటోగ్రాఫర్లుగా తయారయ్యారు.

'సెల్ఫీ' గ్రాఫర్లు...

స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరూ సెల్ఫీ ఫొటోగ్రాఫర్లుగా మారారని చెప్పొచ్చు. కొత్తగా కనిపించిన ప్రతి దృశ్యాన్ని స్మార్ట్ ఫోన్లతో బంధించేందుకు యువత ఆసక్తి కనబరుస్తోంది. సోషల్ మీడియా వచ్చాక ఫొటోలను తీయడంలో తమదైన ముద్ర వేసుకుంటున్నారు.

కాలానికనుగుణంగా...

మారుతున్న ఆధునిక కాలంలో ఫొటోగ్రఫీ సైతం సాంకేతికతను అందిపుచ్చుకుంది. వివాహాది, శుభకార్యాల్లో ఫొటోలు స్టేటస్ సింబల్‌గా మారాయని చెప్పొచ్చు. ఖర్చుకు వెనుకాడని అనేక మంది పెళ్లిలలో ప్రత్యేకంగా ఫొటోలను తీయిస్తున్నారు. దీంతో డిజిటల్ కెమెరాలతో పాటు డ్రోన్, క్రేన్ సాయంతో ఫొటోలను మరింత అందంగా తీసి అందిస్తున్నారు.

ఇరవై మూడేళ్లుగా పనిచేస్తున్నా...



చిన్నప్పటి నుంచి ఫొటోగ్రాఫర్ కావాలని కోరిక ఉండేది. పదో తరగతి పూర్తి కాగానే కెమెరా కొనుక్కున్నాను. సీనియర్ ఫొటోగ్రాఫర్ల ద్వారా మెళకువలు నేర్చుకున్నాను. 1995లో కెరియర్ ప్రారంభించిన ఇప్పటి వరకు వెనక్కి తిరిగి చూసుకోలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని పనిచేస్తున్నా.

- వాడిక అనిల్ (సత్య), కుమార్‌పల్లి మార్కెట్

సాక్షి ఫొటోగ్రాఫర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు


గోవర్ధనం వేణుగోపాల్

జనగామ అర్బన్ : జనగామ జిల్లా సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ గోవర్ధనం వేణుగోపాల్‌కు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలో కేటగిరి–2 నుంచి ఆయన తృతీయ బహుమతి గెలుచుకున్నారు. హైదరాబాద్ స్టేట్ గ్యాలరీ ఆర్ట్స్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, మదాపూర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించనున్న అవార్డు ప్రదానోత్సవంలో రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్‌తో పాటు డాక్టర్ కె.వి రమణాచారి (రిటైర్డ్ ఐఏఎస్, ప్రభుత్వ సలహదారుడు) తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు.

కేఎస్‌ఆర్ గార్డెన్ లో వేడుకలు

ఖిలా వరంగల్ : ప్రపంచ ఫొటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా వరంగల్ ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని కేఎస్‌ఆర్ గార్డెన్‌లో శనివారం వేడుకలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు రవి తెలిపారు. పెద్ద సంఖ్యలో ఫొటోగ్రాఫర్ల తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అవకాశాలు తగ్గుముఖం..

- ఉపాధి కోల్పోతున్న ఫొటోగ్రాఫర్లు
- సాంకేతిక పరిజ్ఞానం పెరుగుదలే కారణం
- నేడు ప్రపంచ ఫొటోగ్రాఫర్ దినోత్సవం



ఖిలా వరంగల్ : ఒక్కప్పుడు మధ్య తరగతి మనిషికి ఫొటో స్టుడియోలు ఓ జీవనాధారంగా ఉండేది. కానీ, కాలానుగుణంగా వచ్చిన మార్పుల వల్ల మార్పుల వల్ల ప్రస్తుతం ఫొటోగ్రాఫర్ల కుటుంబాలు దైనస్థితిలో జీవనాన్ని సాగిస్తున్నాయి. ఏ రోజుకారోజు వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం నిత్యం ఒక సరికొత్త టెక్నాలజీతో మోడల్ కెమెరాలు, ఫోన్లు మార్కెట్‌కు వస్తున్నాయి. కంప్యూటర్, కలర్ ప్రింట్ ఇంట్లో ఉంటే చాలు ఆధునాతనమైన ఫొటోలు, వీడియో, రికార్డింగ్ వంటి ఎన్నో సరికొత్త టెక్నాలజీని జోడించి ఫొటోలు సృష్టిస్తున్నారు. మొదట్లో ఫొటోగ్రఫీ మాన్యువల్‌గా ఉండేది. ఫిల్మ్ ద్వారా ఫొటోలు తీసి కెమికల్స్‌ను వినియోగించి ఫొటోలను డెవలప్ చేసేవారు. దీనికి ఫొటో తీసినప్పటి నుంచి పేపర్‌పై చిత్రం ఏర్పడే వరకూ కొంత సమయంతో కూడిన ఓ విధానం ఉండేది. ఫొటోగ్రాఫర్ కావాలనుకున్న వారు ఈ విధానాన్ని నేర్చుకునేందుకు ఓ పెద్ద స్టూడియోలో పని చేయాల్సి వచ్చేది. పనిలో చేరినప్పటి నుంచి షాపు ఓనరు చెప్పే ప్రతి పనిచేస్తూ అష్టకష్టాలు పడేవారు. ఈ కష్టాలకు ఓర్చి కొన్ని సంవత్సరాలకు వారు ఫొటోగ్రాఫర్ ఆయ్యేవారు. అయినప్పటికీ వారు పడిన కష్టాలకు గుర్తింపుతో పాటు వారి జీవన విధానం కూడా మెరుగుపడేది.

కనుమరుగైన బ్లాక్ అండ్ వైట్

గతంలో బ్లాక్ అండ్ వైట్ ఫొటోగ్రఫీ అందుబాటులో ఉండేది. ఫొటోలు తీయించుకోవాలని కస్టమర్లు రీలు కెమెరాలో ఫొటోలు తీయించి డెవలప్ చేయించుకునే వారు. దీనికి రెండు మూడు రోజుల సమయం పట్టేది. అయినా వేరే ఆవకాశం లేకపోవడంతో కస్టమర్లు తప్ప దన్నట్టుగా వేచి చూసేవారు. దీంతో ఫొటోగ్రాఫర్లకు మంచి డిమాండ్ ఉండేది. మారుతున్న కాలానుగుణంగా బ్యాక్ అండ్ వైట్ ఫొటోకు బదులుగా కలర్ ఫొటో రాకతో పనిలో మార్పులు చోటు చేసుకున్నాయి. బ్యాంక్ అండ్ వైట్ ఫొటోగ్రఫీ పూర్తి అదృశ్యమైంది.

ఉపాధి తగ్గింది.



గతంలో ఏ శుభకార్యమైనా ఫొటోలు తీసేందుకు తప్పనిసరిగా ఫొటోగ్రాఫర్‌ను పిలిచే వారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కలర్ డిజిటల్‌లో అనేక రకాల విడియో కెమెరాలు, 26 మెగాఫిక్చర్ మొబైల్స్ రావడంతో మాకు ఆధరణ తగ్గింది.

- పత్తిపాక అరుణ్, రంగశాయిపేట

2000 నుంచి డిజిటల్....

అయితే మాన్యువల్ ఫొటోలకు స్వస్తి పలుకుతూ 2000లో డిజిటల్ ఫొటోగ్రఫీ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి ఫిల్మ్ కెమెరాలకు బదులుగా మెమోరీ కార్డు ఉన్న కెమెరాలు అందుబాటులోకి రావడం, ఫిల్మ్ ఫొటో విధానానికి ప్రస్తుత డిజిటల్ విధానానికి ఏ మాత్రం పొంతన లేదు. ఆ పైగా ఫొటోగ్రఫీ ఓ కోర్సుగా భావించి ఇన్‌స్టిట్యూట్‌లు అందుబాటులోకి రావడంతో ఫొటోగ్రఫీ నేర్చుకోవడం అత్యంత సులువుగా మారింది. అధిక సంఖ్యలో స్టూడియోలు ఏర్పాటుకు ఈ డిజిటల్ వ్యవస్థ చాలా ప్రాధాన్యం వహించింది. ఆధునాతన టెక్నాలజీతో పనులు వేగవంతం, సులువుగానూ జరుగుతున్నా.. ఫొటోగ్రాఫర్ల జీవన విధానం గాడి తప్పడానికి డిజిటల్ ఫొటోగ్రఫే ప్రధాన కారణంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


దర్పణం : చెరువులో ప్రకృతి దృశ్యం


వి'చిత్రం' : పచ్చటి పంటపొలంలో ఎండిన మ్రాను


చిరుజల్లుల్లో 'చిట్టి'తల్లితో..

సాలీడు గూడులో మంచు బిందువులు

పంధెం కోళ్లు..

- గోవర్ధనం వేణుగోపాల్, సాక్షి ఫొటోగ్రాఫర్, జనగామ


రంగుల కేళి...

గిరిజన నృత్యం..

- పిల్లి సతీశ్, ఫొటోగ్రాఫర్, మానుకోట

తొలకరి వేళ.. నింగినేల ఒకటాయె..

- గుర్రం సంపత్‌గౌడ్, సాక్షి ఫొటోగ్రాఫర్, జయశంకర్ భూపాలపల్లి

18mul352-330124.tif

ఏటూరునాగారం జాతీయ రహదారిపై పచ్చని ప్రకృతి తోరణం

- అలువాల శ్రీనివాస్, ఏటూరునాగారం

జీవితంలో ఏదో ఒక సందర్భంలో మధుర క్షణాలు, చేదు అనుభవాలు అలా వచ్చిపోతుంటాయి. గడిచిన కాలం తీయని అనుభూతుల్ని మిగిల్చి వేగంగా సాగిపోతూ ఉంటుంది. అయితే.. ఆ జ్ఞాపకాలను తిరిగి ప్రత్యేక్షంగా చూసుకున్నప్పుడు పొందే ఆనందం వర్ణించలేనిది. మధుర స్మృతులను బంధించి తిరిగి మన కళ్లేదుట అవిష్కరిచే శక్తి ఫొటోగ్రఫీకే సాధ్యం.. అలాంటి మధుర చిత్రాలు ఈ ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా మీ కోసం...

- సాక్షి, నెట్‌వర్క్

చిత్రం..




పొట్టకూటి కోసం : గంగిరెద్దులతో విన్యాసం చేస్తున్న యువకుడు

- మురళీమోహన్ సాక్షి ఫొటోగ్రాఫర్, మహబూబాబాద్


బతుకు : గిరిజనుల జీవన చిత్రం


సోయగం : ములుగులోని ప్రకృతి అందాలు

- సదాశివుడు, ఫొటోగ్రాఫర్

ఆస్ట్రేలియా అమ్మాయి.. కాజీపేట అబ్బాయి

- వివాహంతో ఒక్కటైన ప్రేమజంట



రిసెప్షన్ వేడుకలో కిరణ్, రెబికాలతో స్నేహితులు

కాజీపేట రూరల్: దర్గా కాజీపేటకు చెందిన అబ్బాయి, ఆస్ట్రేలియాకు చెందిన అమ్మాయి పరస్పరం ప్రేమించుకుని కుటుంబసభ్యులను ఒప్పించి శుక్రవారం వివాహం చేసుకున్నారు. బంధువులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్గాకు చెందిన మరియన్న, ఆరోగ్యమ్మ దంపతుల కుమారుడు ఎనిమిదేళ్ల క్రితం ఆస్ట్రేలియాకు వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడ రెబికా యువతితో కిరణ్‌కు పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లకు వారి పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరువురు కుటుంబాల అంగీకారం మేరకు కాజీపేట ఫాతిమా నగర్ కెథెడ్రల్ చర్చిలో శుక్రవారం కిరణ్, రెబికాల వివాహం జరిగింది. రాత్రి వడ్డేపెల్లి 100 ఫీట్ల రోడ్డులోని పీజీఆర్ గార్డెన్‌లో రిసెప్షన్ కనుల పండువగా నిర్వహించారు. ఆస్ట్రేలియా నుంచి స్నేహితులు తరలివచ్చి వీరిని ఆశీర్వదించారు.


కట్టిపడేసే కళాత్మక చిత్రాలు..

జాతీయస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో శరత్‌బాబు ప్రతిభ









శరత్‌బాబు తీసిన ఫొటోలు

కరీమాబాద్: వరంగల్ రంగశాయిపేటలోని శరత్ ఫొటో స్టుడియో యజమాని వనం శరత్‌బాబుకు రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో సత్తా చాటారు. పండుగల విశిష్టతపై తీసిన ఫొటోలకు గానూ ఆయనకు ప్రథమ బహుమతిని ప్రకటించారు. హైదరాబాద్ సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో తెలంగాణ పండుగలు అనే అంశంపై తీసిన ఫొటోలకు రాష్ట్ర ప్రథమ బహుమతితో పాటు రూ.15 వేల నగదు పురస్కారం వరించిందని శరత్‌బాబు పేర్కొన్నారు. ఈ బహుమతిని శనివారం హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతాలకు చెందిన పలువురు శరత్‌బాబును అభినందించారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతాలు

- శ్రావణమాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు
- ఆలయాల్లో భక్తుల సందడి



వేయిస్తంభాల దేవాలయంలో వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

హన్మకొండ కల్చరల్:

శ్రావణమాసోత్సవాల్లో భాగంగా చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చారిత్రక రుద్రేశ్వరస్వామి వారి వేయిస్తంభాల దేవాలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మీవ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మూలగణపతికి అభిషేకాలు, రుద్రేశ్వరస్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో 120 మంది మహిళలు పాల్గొన్నారు. ఆలయప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు మణికంఠశర్మ, సందీప్‌శర్మ, ప్రణవ్.. ప్రత్యేక వేదికపై వరలక్ష్మీ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అమ్మవారికి గణపతిపూజ, కలశ స్థాపన శోడషోపచార పూజలు, ధ్యానం, ఆవాహనం, రత్నసింహాసనం, కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారం కావడంతో భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.

వెంకటేశ్వరాలయంలో ఆరుద్ర ఏకాదశి పూజలు

హన్మకొండ కల్చరల్: హన్మకొండ ఎక్సైజ్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరుద్ర ఏకాదశి పూజలు నిర్వహించారు. సముద్రాల పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు అనంతశేషరాజన్, అఖిల్, నిఖిల్.. ఉదయం 8గంటలకు వెంకటేశ్వర స్వామి, మహాలక్ష్మీ అమ్మవారికి, భగవద్రామానుజుల వారికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కె.వెంకటనర్సయ్య, కార్యదర్శి తిరుక్కోవళూరు మురళీధర్‌స్వామి, కోశాధికారి వెంకటరమణారెడ్డి, సభ్యులు ఎక్సైజ్ కాలనీ, కేఎల్ఎన్.రెడ్డి కాలనీలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

కనకదుర్గామాత దేవాలయంలో..

ఖిలా వరంగల్: శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని వరంగల్ 9వ డివిజన్ దయానందకాలనీలోని కనకదుర్గ మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు గంప శ్రవణ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో అనఘా వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గ అమ్మవారికి పెరుగుతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.



అమ్మవారికి అనఘావ్రతం చేస్తున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో కనకదుర్గాదేవి అమ్మవారు

శివనగర్‌లోని రామాలయంలో..

ఖిలా వరంగల్: శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, శివరామకృష్ణ, వెంకటేశ్వరాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు, కార్పొరేటర్ శామంతుల ఉషశ్రీపద్మ, టీఆర్ఎస్ నేత శ్రీనివాస్, వడ్నాల మల్లయ్య, చింతం యాదగిరి, కొండి రాజమౌళి, శ్రీరాం రాజేష్, మహేష్‌గౌడ్, బత్తుల నవీన్, కుడికాల సుధాకర్, దశరథం, శ్రీమన్నారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.



వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

మెట్టుగుట్టపై చండీహోమం



మడికొండ: శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని మెట్టుగుట్టపై మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, అయినవోలు మల్లికార్జునశాస్త్రి, పరాశరం రామాచార్యులు, పారుపల్లి నారాయణశర్మ, విష్ణువర్ధనాచారి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భువనగిరి శ్రీనివాస్, శ్రీలత దంపతులు కుటుంబ సభ్యుల సహకారంతో శాస్త్రోక్తంగా చండీహోమం చేశారు. రామాలయంలో ఏకాదశి సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు చైతన్యపురిలో వెంకటేశ్వర కల్యాణం

కాజీపేట: చైతన్యపురిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో శనివారం రాత్రి స్వామివారి కల్యాణమహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పంజాల అశోక్‌కుమార్ తెలిపారు. ఆలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి కెప్టెన్ నరేందర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఆలయ పూజారి రఘు రామాచార్యులు ఆధ్వర్యంలో వేడుకలు జరుపనున్నట్లు చెప్పారు. ఈ వివాహ వేడుకలను కనుల పండువగా నిర్వహించడానికి వేదపండితులు శ్రీమాన నల్లాన్ చక్రవర్తుల రఘునాథచార్యులు, శ్రీనివాసాచార్యులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

- ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి



మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న గౌరు తిరుపతిరెడ్డి

భీమారం/నయీంనగర్: ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేయూసీ రోడ్డులోని ఏకశిల జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు మట్టి విగ్రహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ హానికర రసాయనలతో చేసిన విగ్రహాలతో ప్రజలకు చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదముందని, చెరువులు, కుంటల్లో జలచరాలు చనిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జితేందర్‌రెడ్డి, స్వప్నారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సిబ్బంది రాజిరెడ్డి, శేషు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి

- ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్



మట్టి వినాయక విగ్రహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

రామన్నపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండపాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను నెలకొల్పాలని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భద్రకాళి మాడ్రట్ ట్రాయ్ గణపతి విగ్రహాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రాచర్ల జగన్, కార్తీక్, శ్రీకర్, సూపర్‌బజార్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ, మాల కుమ్మరి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'కలియుగ వైకుంఠం'

- కమనీయంగా పద్మావతి శ్రీనివాసుల కల్యాణం నాటక ప్రదర్శన
- సీనియర్ కళాకారులకు సన్మానం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న నమిలికొండ బాలకిషన్‌రావు



నాటకంలోని ఓ సన్నివేశం..

హన్మకొండ కల్చరల్: వరంగల్ జెమినీ టాకీస్ సమీపంలోని పోతన విజ్ఞానపీఠంలో శుక్రవారం కలియుగ వైకుంఠం (పద్మావతి శ్రీనివాసుల కల్యాణం) నాటక ప్రదర్శన ఆద్యంతం అలరించింది. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో శ్రీసాయి సంతోషి నాట్యమండలి (సురభి), పోతన విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ నాటక ప్రదర్శనను ప్రముఖ సాహితీ వేత్త, పోతన విజ్ఞాన పీఠం కార్యదర్శి నమిలికొండ బాలకిషన్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకిషన్‌రావు మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు ప్రత్యేక కృషితో పోతన విజ్ఞాన పీఠం ప్రారంభమైందని ఆనాటి నుంచి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పోతన పీఠం ఆడిటోరియం అభివృద్ధి కోసం రూ.2లక్షలు కేటాయించిందని తెలిపారు.

–అలరించిన నాటక ప్రదర్శన

సురభి వనారస పూర్ణచంద్రశేఖర్ (హైదరాబాద్) దర్శకత్వంలో కలియుగ వైకుంఠం నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. చక్కని ఆహార్యం, రంగాలంకరణ, విద్యుత్ వెలుగులతో పాటు కళాకారుల పద్యగద్య వాచికాభినయం ఆకట్టుకుంది. ఇందులో శ్రీమహావిష్ణువుగా శ్రీనివాసుడిగా దేవరాజు రవీందర్‌రావు, నారదుడిగా వనపర్తి రాజేంద్రప్రసాద్, భృగువుగా మాడిశెట్టి రమేష్, శంకరుడిగా, కాశీపతిగా వనారస కార్తీక్, బ్రహ్మగా వనారస దాశరథి, కుబేరుడిగా బాలాజీ, ఆకాశరాజుగా పి.రాజేందర్, పరాశరుడిగా, వరాహస్వామిగా చెరుకు పాపయ్య, వకుళామాతగా కాశీరాజు నాగమణి, పద్మావతిగా రేకందర్ రమాలక్ష్మీ, లక్ష్మీదేవిగా రజినీశ్రీకళ, మాలతి పార్వతీదేవిగా వనారస హారిక, మాధురిగా బేబీ శాలినీ, సోది వెంకమ్మగా వనపర్తి లలిత, ధరిణీదేవిగా వనారస కృష్ణవేణి నటించారు. అలాగే, గొల్లవాడిగా రేకెందర్ వెంకటనరసింహ నటించారు. జెఎన్.శర్మ, సురభి సంతోష్‌కుమార్ పర్యవేక్షించారు. సంగీతం సురభి కొండల్‌రావు, లైటింగ్ సహకారం వనారస ఉపేంద్ర, తబలా సహకారం వనారస నాగ్వేశ్వరస్వరూప్ (హైదరాబాద్), మేకప్ ఆహార్యం శ్రీనివాస్ (కర్నూలు) అందించారు. ఈ సందర్భంగా ఆడిటోరియం ముందు భాగంలో గుడి సెట్టింగ్ వేసి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఆకర్షనీయంగా ఏర్పాటు చేశారు. ప్రేక్షకులు శ్రీవారిని దర్శించుకోగా వారికి లడ్డూ ప్రసాదాలు అందించారు.

కళాకారులకు సన్మానం..

పద్యనాటక రంగానికి చెందిన సీనియర్ కళాకారులు జి.మల్లేశ్వర్‌రావు (భీమవరం), కోనేటి సుబ్బరాజు (తిరుపతి), మగ్బీ గజేందర్(తిరుపతి), లంకా లక్ష్మీనారాయణ (హైదరాబాద్), బొప్పన నరసింహారావు (హైదరాబాద్), ఎస్‌వీపీ.చంద్రశేఖర్, కాశీరాజు నాగమణి (నర్సంపేట), జె.ఎన్.శర్మను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. పోతన విజ్ఞానపీఠం సంయుక్త కార్యదర్శి మారెడోజు సదానందాచారి, వేమూరి శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

- ఎంపీ దయాకర్ ఎమ్మెల్యే రమేష్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రమేష్

ఐనవోలు: ఆర్యవైశ్యులకు టీఆర్ఎస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. శుక్రవారం ఐనవోలులో జరిగిన మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి ఎంపీ దయాకర్, ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడారు. ఆర్య వైశ్యులు ఐక్యంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో కీలకంగా ఉండేది ఆర్యవైశ్యులేనని అన్నారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్ మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆర్యవైశ్యులకు సీఎం కేసీఆర్ నామినేటెడ్ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఐనవోలు ఆలయం వద్ద ఆర్యవైశ్య సత్రం ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని, మండల కేంద్రంలో ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరగా ఎంపీ, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి నిధుల మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల అధ్యక్షుడు శ్రీరాం పాండురంగం, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆర్యవైశ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం నేత దుబ్బా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, గార్లపాటి శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది తాటికొండ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆర్మీ ఎంపికల కోసం పరీక్షలు



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

రామన్నపేట: వరంగల్ ములుగు రోడ్డులోని ఎల్బీ కళాశాలలో 2017–18 సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఎన్‌సీసీ ఆర్మీలో ఎంపికల కోసం శుక్రవారం దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. 10వ తెలంగాణ బెటాలియన్ మేజర్ యశ్వంత్ సింగారె, హవల్దార్ మేజర్ వీరాంజనేయులు, మేజర్ మంగేష్ పర్యవేక్షణలో రన్నింగ్, ఎత్తు, శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించి 400మంది మెరిట్ కేడెట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ సింగారే మాట్లాడుతూ ఎన్‌సీసీ 'బీ' సర్టిఫికెట్ పొందినవారు 21ఏళ్లలోపే ఎన్‌సీసీ, భారత ఆర్మ్‌డ్ ఫోర్స్, త్రివిధ దళాల్లో ఉద్యోగాలు పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ సదానందం, సీనియర్ అండర్ ఆఫీసర్ నరేష్, వినయ్, పవన్‌కుమార్, అఖిల్, దినేషన్ పాల్గొన్నారు.